




www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం


సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 9 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 233 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## నూతన వధూవరులకు టీటీడీ శుభవార్త



12లో

# ఆదమరిస్తే ఆగమే..

-సిర్పూర్, బెల్లంపల్లి, ఆసిఫాబాద్ సభల్లో సీఎం కేసీఆర్
-కాంగ్రెస్‌కు ఓటేస్తే దళారులదే రాజ్యం.. టికెట్లు అమ్ముకున్నోళ్లు రాష్ట్రాన్ని అమ్మరా?
-పారాచ్యూట్ నేతలను గెలిపిస్తే మళ్లీ కనిపించరు
- డబ్బు కట్టలతో వచ్చేవారిని తరిమికొట్టండి
-తెలంగాణ ప్రజల బాగు కోసమే బీఆర్ఎస్.. రాష్ట్రాన్ని సాధించాం.. ప్రగతి పరుగులు పెట్టిస్తున్నాం
-రాబోయే రోజుల్లో సిర్పూర్‌కు పూర్వ వైభవం.. గిరిజనేతరులకూ పోడు పట్టాలు ఇప్పిస్తాం
-దళితులు, ముస్లింల సంక్షేమానికి పెద్దపీట.. సంక్షేమం సాగాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలి





**బెల్లంపల్లి/ సిర్పూర్/ ఆసిఫాబాద్ నవంబర్ 8 (నమస్తే తెలంగాణ):** 'ఇయ్యాల ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్నోళ్లకు రాష్ట్రాన్ని అప్పగిస్తే.. రాష్ట్రాన్ని కూడా అమ్మరా? పార్టీ టికెట్లనే అమ్ముకునే నాయకులు రాష్ట్రాన్ని కాపాడుతరా? టికెట్లు అమ్ముకునే నాయకులు కావాలో.. నిత్యం ప్రజల కోసం ఆలోచించే బీఆర్ఎస్ నాయకులు కావా లో ప్రజలే ఆలోచించుకోవాలి' అని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. కాంగ్రెస్‌కు ఓటే స్తే కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్టయితదని, పైరవీకారులు, దళారుల రాజ్యం, లం చాల రాజ్యం వస్తదని హెచ్చరించారు. పొదరిల్లు తెలంగాణను మళ్లీ అడ్డమైన వాళ్ల చేతిలో పెడితే ఆగమాగమవుతుందని తెలిపారు. అం దుకే బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిర్పూర్ కాగజ్‌నగర్, కుమ్రంభీం ఆసిఫాబాద్, బెల్లంపల్లిలో బుధవారం ని ర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆకాంక్షల కోసమే బీఆర్ఎస్ పుట్టిందని, పదేండ్ల పాలనలో అన్నిరంగాలను అభివృద్ధి చేశామని వివరించారు. గిరిజనులకు ఇప్పటికే పోడు పట్టాలు ఇచ్చామని, రాబోయే రోజుల్లో గిరిజనేతరులకు కూడా ఇచ్చేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

అన్నిరంగాల్లో అగ్రగామిగా ఎదుగుతున్నాం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మంచినీళ్లు, సాగునీళ్లు, కరెంటు లేదని, రైతుల ఆత్మహత్యలు, ఆకలిచావులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, పరిశ్రమలు మూతపడుడు, ప్రజలు వలసపోవాల్సిన దుస్థితి ఉండేదని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభు త్వం ఒక్కో రంగాన్ని బాగు చేసుకుంటూ ముం దుకు పోతున్నదని తెలిపారు. మంచినీళ్ల బాధ తీర్చామని చెప్పారు. దేశవ్యాప్తంగా గోండు గూ డేలు, తండాలు, మారుమూల పల్లెల్లో కూడా ప్రతి ఇంట్లో నల్లా పెట్టి శుద్ధమైన నీళ్లను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. కరెంటును బాగుచేసుకున్నామని, వ్యవసాయం, పరిశ్రమలు, ఇండ్లకు ఇలా అన్ని రం గాలకు 24 గంటల కరెంటు ఇచ్చే ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణే అని ఉద్ఘాటించారు. పిం ఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి





పథకాలను పెట్టామని వివరించారు. ఆరోగ్యరంగంలో ఎంతో ప్రగతి సాధించామని, కేసీఆర్ కిట్, అమ్మఒడి వాహనాలు పెట్టి ప్రోత్సహిస్తే ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు జరుగుతున్నాయని, ప్రైవేట్ దవాఖానల దోపిడీ తగ్గిపోయిందని వెల్లడించారు. పాఠశాల విద్యారంగం లో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కలిపి మొత్తంగా 1,019 గురుకులాలను ఏర్పాటు చేశామని, ఆ గురుకులాల్లో చదువుకునే విద్యార్థులు ఒక్కొక్కరి

మిగతా 2లో..

# డిసెంబర్‌లో విజయోత్సవ సభ

-వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ సర్కారే -అప్పుచేసి ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టాం
-ఇప్పటివరకూ చూసిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమే: మంత్రి కేటీఆర్
-కేసీఆర్‌ను కట్టడి చేసేందుకే రాహుల్, మోదీ అసత్య ఆరోపణలు
-నిరంతర కరెంటుతో పారిశ్రామిక వేత్తల ముఖాల్లో వెలుగులు
-మళ్లీ బీఆర్ఎస్సే రావాలని వాళ్లంతా ధైర్యంగా చెప్తున్నారు: మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 8 (అక్షరం న్యూస్)** వచ్చే ఎన్నికల్లో గెలిచి నిలిచేది మనమేనని, డిసెంబరు మొదటి వారంలో ఇక్కడే విజయోత్సవసభ నిర్వహించుకుందామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు తాము చేసిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమేనని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పరిశ్రమల అనుమతులను సులభతరం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, నిరంతర విద్యుత్తుతో నేడు పారిశ్రామికవేత్తల ముఖాల్లో వెలుగులు నిండాయని పేర్కొన్నారు. తెలంగాణ ఇండస్ట్రియలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. తొమ్మిదేండ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూనే, విపక్షాల విమర్శలను తిప్పికొట్టారు. మళ్లీ బీఆర్ఎస్సే రావాలని పారిశ్రామికవేత్తలే కోరుకోవడం తమకు గర్వకారణమని, వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఒక్క మెసేజ్ పెట్టండి చాలు

ఈసారి కూడా విజయం తమదేనని కేటీఆర్ ధీమా వ్యక్తంచేశారు. డిసెంబర్ మొదటి వారం లో ఇదే హాలులో విజయోత్సవ సభను ఏర్పా టు చేస్తామని చెప్పారు. సమస్యలేవైనా ఉంటే అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటికే చేపట్టిన పనుల్లో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్యలపై ఆలస్యం చేయకుండా తనకు మెసేజ్ పెడితే సరిపోతుందని చెప్పారు.

ఈ భూమిపైకి అందరూ ఎక్స్‌పైరీ డేట్‌తోనే వస్తారు. పనికిమాలిన ఇగోలతో బతుకుతుంటారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.



మిగతా 2లో..

## ఎస్సీ వర్గీకరణకు

# కేంద్రం ఓకే?

-బీఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన మోదీ సర్కారు
-వర్గీకరణకు సుముఖంగా ఉన్నట్టు సమాచారం
-వర్గీకరణ కోసం బీఆర్ఎస్ అలుపెరుగని పోరు
-స్వయంగా ప్రధానికి లేఖ ఇచ్చిన సీఎం కేసీఆర్
-తొలి అసెంబ్లీలోనే వర్గీకరణ తీర్మానం ఆమోదం
-ఎస్సీల రిజర్వేషన్ కూడా పెంచాలని డిమాండ్



**హైదరాబాద్, నవంబర్ 8 (అక్షరం న్యూస్)** బీఆర్ఎస్ ఒత్తిడికి కేంద్రంలోని బీజేపీ సర్కారు మరోసారి తలొగ్గిందా? ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని నిర్ణయించిందా? ఇందుకోసం కార్యాచరణ సిద్ధం చేస్తున్నదా? అంటే అవుననే అంటున్నాయి

మిగతా 2లో..

## కాంగ్రెస్‌లో టికెట్ల

# కల్లోలం..

బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల సీనియర్లకు అధిష్ఠానం మొండి'చేయి'
మనస్తాపంతో కాసుల ఆత్మహత్యాయత్నం
పోటీ చేస్తానన్న సౌదాగర్ గంగారాం



16లో

# సర్వే తీరు మారింది

ఎన్నికల వేళ ఆన్‌లైన్ వేదికగా సర్వేల జోరు
ట్విట్టర్, ఇన్ స్టా, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో విస్తృత సమాచార సేకరణ
ఉత్సాహంగా పాల్గొంటున్న నెటిజన్లు
పొలిటికల్ సర్వే ఏజెన్సీలకు ధీటుగా
డిజిటల్ మీడియా సర్వేల్లో హోరు




12లో

# జగన్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, నవంబర్ 8 (అక్షరం న్యూస్)** ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. దీనిపై విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్వీ శ్రావణ్‌కుమార్ ధర్మాసనం.. జో గయ్య చేసిన సవరణలను పరిశీలించి పిల్‌గా పరిగణించేందుకు అంగీకరించింది. పిల్‌కు నంబర్ కేటాయించాలని రిజిస్ట్రీని ఆదేశించిం ది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారంటూ జగన్‌పై దాఖలైన కేసు విచారణను సీబీఐ జాప్యం చేస్తున్నదని ఆరోపిస్తూ హరిరామ జోగయ్య పిల్ వేశారు. ఏపీ అసెంబ్లీ ఎ న్నికలు పూర్తయ్యేలోగా ఈ కేసులను తేల్చేలా ఆదేశాలివ్వాలని ఆయన కోర్టును కోరారు. ఈ మేరకు హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ, విచారణను వాయిదా వేసింది.




# కాంగ్రెస్‌ను నమ్మితే ఎండమావే

-మల్కాజిగిరి, ఉప్పల్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించండి -మైనంపల్లికి ఓటుతో బుద్ధి చెప్పండి
-మర్రి రాజశేఖర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వండి -ఉప్పల్‌లో అక్కా చెల్లెళ్లు ఆలోచించాలి..
-బండారి లక్ష్మారెడ్డికి లక్ష మెజార్టీ ఇవ్వాలి -ఆత్మీయ సమావేశాల్లో మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 8 (అక్షరం న్యూస్)** రౌడీయిజం పేరు తెచ్చుకున్న మైనంపల్లికి, మంచి పేరు ఉన్న మర్రి రాజశేఖర్ రెడ్డి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మైనంపల్లికి ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని, కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో



మిగతా 2లో..

# ఆదమరిస్తే ఆగమే..

మీద ఏటా రూ.1.25 లక్షలు ఖర్చుపెట్టి నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. రైతాంగం బాగుపడాలని, వ్యవసాయ స్థిరీకరణ జరగాలని పలు పథకాలు పెట్టామని చెప్పారు. పెట్టుబడి కోసం రైతులు ఇబ్బంది పడకూడదని రైతుబంధు అందిస్తున్నామని, దానిని పెంచుతామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ జమానాలో బ్యాంకు అధికారులు రైతుల ఇండ్ల తలుపులు ఎత్తుకెళ్తే. బీఆర్ఎస్ హయాంలో బ్యాంకుల వారే రైతుబంధు, రైతుబీమా డబ్బులు ఇంటికి తీసుకొచ్చి ఇస్తున్నారని పేర్కొన్నారు. 'నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ వన్‌గా ఉన్నది. ఇదంతా మంత్రం చేస్తే కాలేదు. పట్టుదల, దీక్షతో, ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్తే జరిగింది. కేసీఆర్ జగమొండి.. అనుకుంటే ఏదైనా చేస్తాడు. కాబట్టే అనుకున్నవన్నీ సకాలంలో పూర్తిచేశా' అని తెలిపారు.

ప్రతి ముఖంలో వెలుగుల కోసం..

రాష్ట్రంలో హిందూ, ముస్లింలు సోదరభావంతో, వరుస పెట్టి పిలుచుకుంటూ జీవనం సాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని సీఎం కేసీఆర్ కొనియాడారు. గత పదేండ్లలో రాష్ట్రంలో ఒక్క కర్ఫ్యూ లేదని, అన్ని వర్గాలను కలుపుకొనిపోతున్నామని, ఇక ముందు అదేవిధానంలో కొనసాగుతుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పదేండ్ల పాలనలో ముస్లింల సంక్షేమానికి రూ.900 కోట్లు ఖర్చుచేస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.12 వేల కోట్లు వెచ్చిందని వివరించారు. ముస్లింలపై కాంగ్రెస్ ప్రేమ ఎంతగొప్పదో ఖర్చు చేసిన నిధులతోనే తెలిసిపోతుందని, దీనిపై ముస్లింలు ఆలోచించాలని కోరా రు. దీపావళి, రంజాన్, క్రిస్మస్ అన్ని పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని గుర్తుచేశారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరి ముఖంలో వెలుగులు నింపాలన్నదే బీఆర్ఎస్ ధ్యేయమని, అందుకోసమే పాటుపడుతున్నామని పేర్కొన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించాలని ముస్లింలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని 93 లక్షల మంది రేషన్‌కార్డుదారులకు ఎన్నికల తరువాత సన్నబియ్యం పంపిణీ చేస్తామని, రైతుబీమా తరహాలో బీమాను కూడా అందిస్తామని వెల్లడించారు.

కాంగ్రెస్ పదేండ్ల పాలనలో ముస్లింల సంక్షేమానికి రూ.900 కోట్లు ఖర్చుచేస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.12 వేల కోట్లు వెచ్చింది. ముస్లింలపై కాంగ్రెస్ ప్రేమ ఎంతగొప్పదో ఖర్చు చేసిన నిధులతోనే తెలిసిపోతున్నది. దీపావళి, రంజాన్, క్రిస్మస్ అన్ని పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది. తెలంగాణలోని ప్రతి ఒక్కరి ముఖంలో వెలుగులు నింపాలన్నదే బీఆర్ఎస్ ధ్యేయం. అందుకోసం పాటుపడుతున్నాం.

కోనప్పను గెలిపించండి

మినీ ఇండియాలా ఉండే కాగజ్‌నగర్ కాం గ్రెస్ పాలనలో ఆ వైభవాన్ని కోల్పోయిందని సీఎం కేసీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నదని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో అతి కొద్దిమంది గొప్ప ఎమ్మెల్యేల్లో కోనప్ప ఒకరని, ఎప్పుడూ ప్రజల్లో ఉంటారని కొనియాడారు. తన వద్దకు ఎప్పుడూ వచ్చినా బ్రిడ్జిలు, కాలువలు, అభివృద్ధి కార్యక్రమాలు అడిగారే తప్ప, వ్యక్తిగత పనులను అడగలేదని చెప్పారు. కో నప్ప కాగజ్‌నగర్‌లో పేపర్ మిల్లును తెరిపించేందుకు ఎంతో తపన పడ్డారని, మంత్రి కేటీఆర్ వెంటపడి 10 కంపెనీలను సంప్రదించి చివరకు ఒక కంపెనీని పట్టుకొచ్చారని గుర్తుచేశారు. సర్ సిల్క్ కంపెనీని తెరిపించేందుకు కోనప్ప ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. కోనప్పను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గిరిజనేతరులకూ పోడు పట్టాలు

బీఆర్ఎస్ వచ్చిన తర్వాత వేల ఎకరాలకు పోడుపట్టాలు ఇచ్చామని, పోడు కేసులను ఎత్తేశామని సీఎం కేసీఆర్ తెలిపారు. రైతుబంధు, రైతుబీమా కూడా ఇస్తున్నామని వెల్లడించారు. పోడుపట్టాలను అందుకున్న ఇద్దరు గిరిజనులు చనిపోతే వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొ ప్పున రైతుబీమా ఇచ్చామని తెలిపారు. 'ఇంకా పోడుపట్టాల పంపిణీ మిగిలి ఉంటే అది కూడా పూర్తవుతుంది. పోడుపట్టాలివ్వాలని గిరిజనేతరులు కూడా కోరుతున్నారు. వారికి కూడా ప ట్టాలు వచ్చే అవకాశమున్నది. అందుకు కేంద్ర ప్రభుత్వమే అడ్డంకిగా ఉన్నది. కఠిన నిబంధనలు పెట్టింది. ఇప్పటికే దానికి సంబంధించిన అన్ని లెక్కలు తీశాం. ఎన్నికల తరువాత కేం ద్రంతో కొట్లాడి గిరిజనేతరులకు పోడుపట్టాలిప్పిస్తాం' అని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు. 'బెల్లంపల్లి, చెన్నూరు, ఆసిఫాబాద్, సిర్పూర్‌కాగజ్‌నగర్‌తోపాటు చాలా ప్రాంతాల్లో ఆరె, మాలి కులస్థులు ఉన్నారు. వారి అభివృద్ధికి పాటుపడతాం. ఆరె, మాలి కులస్థులు ఓబీసీ రిజర్వేషన్ కల్పించాలని అడుగుతున్నారు. తప్పకుండా దాని గురించి ఫైట్ చేస్తాం. వారి సంక్షేమానికి కృషిచేస్తాం. మాలి కులస్తుల విషయంలో మేం ఇప్పటికే తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. కానీ కేంద్రం పట్టించుకోవడం లేదు. మాలి కులస్థులు కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌లో ఉన్నారు. ప్రత్యేకంగా డబ్బులు వెచ్చించి వారి సంక్షేమం కోసం కృషి చేస్తాం' అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు.

సింగరేణి లాభం రూ.2,200 కోట్లు

134 ఏండ్ల చరిత్ర ఉన్న సింగరేణి నిర్వహణ చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం అందులో 49 శా తం వాటాను కేంద్రానికి అప్పజెప్పిందని సీఎం కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఆ సంస్థ ఎప్పుడూ లాభాల బాట పట్టలేదని గుర్తుచేశారు. నేడు స్వరాష్ట్ర పాలనలో సింగరేణి లాభం రూ.2,200 కోట్లకు చేరుకున్నట్టు వెల్లడించారు. ఈ దసరా, దీపావళికి కలిపి కార్మికులకు రూ.వెయ్యి కోట్లు పంచామని వెల్లడించారు. నాటి కాంగ్రెస్, వామపక్ష యూనియన్లు డిపెండెంట్ ఉద్యోగాలను పీకిపారేస్తే, బీఆర్ఎస్ అధికారంలో వచ్చిన తర్వాత వాటిని పునరుద్ధరించామని చెప్పారు.

గత పదేండ్లలో రాష్ట్రంలో ఒక్క కర్ఫ్యూ లేదు. అన్ని వర్గాలను కలుపుకుపోతున్నాం. ఇక ముందుకు అదేవిధానం కొనసాగుతుంది. కాంగ్రెస్ పదేండ్ల పాలనలో ముస్లింల సంక్షేమానికి రూ.900 కోట్లు ఖర్చుచేస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.12 వేల కోట్లు వెచ్చింది. ముస్లింలపై కాంగ్రెస్ ప్రేమ ఎంతగొప్పదో ఖర్చు చేసిన నిధులతోనే తెలిసిపోతుంది. దీపావళి, రంజాన్, క్రిస్మస్ అన్ని పండుగలను బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది. తెలంగాణలోని ప్రతి ఒక్కరి ముఖంలో వెలుగులు నింపాలన్నదే బీఆర్ఎస్ ధ్యేయం.

ఆసిఫాబాద్ జిల్లాతో మన్యం బిడ్డలకు మంచిరోజులు

ఆసిఫాబాద్ జిల్లా కావడంతో మన్యం బిడ్డలకు మంచి రోజులు వచ్చాయని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకుంటే ఆసిఫాబాద్ జిల్లా కాకపోయేదని తెలిపారు. ఆసిఫాబాద్‌లో మెడికల్ కాలేజీతోపాటు వందల పడకలుండే మంచి దవాఖాన రావడంతో మన్యం బిడ్డలకు మంచి జరిగిందని తెలిపారు. జల్ జంగల్ జమీన్ నినాదమిచ్చిన మహాయోధుడు కుమ్రంభీం పేరుతో స్వయంగా తానే కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అని నామకరణం చేశానని గుర్తుచేశారు. 'ఒక్క ఆసిఫాబాద్ నియోజకవర్గంలోనే 47 వేల ఎకరాలకు పోడు పట్టాలిచ్చాం. మునపటి లాగా కల్తీనీళ్లు తాగి మరణాలు లేవు. గిరిజనులను అభివృద్ధి చేసుకొంటున్నాం. ఈ అభివృద్ధి ఇలాగే జరగాలంటే బీఆర్ఎస్ గవర్నమెంట్ మళ్లీ రావాలి. కోవా లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలి' అని కోరారు.

డబ్బు సంచులతో దిగేటోళ్లను నమ్మొద్దు

పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకుంటున్నాడని ఆ పార్టీకి చెందిన ఎంతో మంది నేతలు గాంధీభవన్ వద్ద ఆందోళనలు, ధర్నాలు చేస్తున్నారని సీఎం కేసీఆర్ ఎద్దేవా చేశారు. గాంధీభవన్ గేట్లకు తాళాలు వేసుకున్నారని తెలిపారు. 'ఇయ్యాల టికెట్లు అమ్మినోళ్లకు రాష్ట్రాన్ని అప్పగిస్తే.. ఆ తర్వాత రాష్ట్రాన్ని అమ్మరా? టికెట్లు అమ్ముకునే నాయకులు కావాలో.. నిత్యం ప్రజల కోసం ఆలోచించే బీఆర్ఎస్ నాయకులు కావాలో ప్రజలే ఆలోచించుకోవాలి. డబ్బు సంచులు పట్టుకొని దిగి, నాలుగు రోజులు తమాషా చేసి, మోచేతికి బెల్లం పెట్టి, చాక్లెట్లు, పిప్పర్‌మెంట్లు ఇస్తారు. ఎన్నికలు కాగానే కనపడకుండా పోతారు. మనం మాత్రం మోసపోతం' అనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని సీఎం కేసీఆర్ కోరారు.

తెలంగాణ కోసమే బీఆర్ఎస్

బీఆర్ఎస్ పార్టీ చరిత్ర ప్రజలందరికీ తెలుసని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, హక్కుల కోసం, ఆకాంక్షల కోసమే పుట్టిందని సీఎం కేసీఆర్ తెలిపారు. 14 ఏండ్లు పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామని, ప్రజలందరూ ఆశీర్వదించి అవకాశమిస్తే గత పదేండ్లుగా పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. గతంలో 50 ఏండ్లు ఇక్కడ, ఢిల్లీలో కాంగ్రెస్‌కు అవకామిస్తే ఏం చేసిందో కూడా అందరికీ తెలుసని, కాంగ్రెస్ దోఖాబాజీ పార్టీ అని ధ్వజమెత్తారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి బలవంతంగా ఆంధ్రాలో కలిపారని, ఫలితంగా తెలంగాణ ఎంతో నష్టపోయిందని అన్నారు. 2004లో పొత్తుపెట్టుకుని అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిందని, అక్కడితో ఆగకుండా టీఆర్ఎస్‌నే చీల్చే ప్రయత్నం చేసిందని నిప్పులు చెరిగారు. చివరకు తాను ఆమరణ దీక్షకు పూనుకుంటే అప్పటికీ తెలంగాణ ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ కాంగ్రెస్ వెనక్కిపోయిందని, దీంతో యావత్ తెలంగాణ సమాజం మరోసారి ఉప్పెనలా కదలి పోరాటం చేస్తే ఇక తప్పదురా అని, గత్యంతరం లేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిందని వివరించారు.

ఏ పార్టీ ఏం చేసిందో ఆలోచించండి

ప్రజాస్వామ్య పరిణతి సాధించిన దేశాలే ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయి. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా ఇప్పటికీ రావాల్సినంతగా ప్రజాస్వామ్య పరిణితి రాలేదు. ఎన్నికలు రావడం, పార్టీల తరఫున అభ్యర్థులు పోటీ చేయడం, అందులో ఎవరో ఒకరు గెలవడం సహజం. కానీ అభ్యర్థుల గుణగణాలతోపాటు అతని వెనకున్న పార్టీ చరిత్ర ఏమిటి? వైఖరి ఏమిటి? అధికారమిస్తే ఏం చేస్తారు? ఎవరి మంచికోరుతారు? ఎవరి కోసం తాపత్రయపడుతారు? బీసీలు, మైనార్టీలు, గిరిజనులకు ఏం చేస్తారు? అనేది ముఖ్యం. మంచి ప్రభుత్వం వస్తేనే ప్రజలకు మంచి జరుగుతుంది.

మళ్లీ దళారుల రాజ్యం కావాలా?

రైతుబంధు పేరిట నిధులు దుబారా చేస్తున్నామని కాంగ్రెస్ నేతలు దుర్మార్గంగా మాట్లాడుతున్నారని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. రైతుబంధు దుబారా నా? కాదా? అనేది ప్రజలే నిర్ణయించాలని కోరారు. వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలు అని పీసీసీ అధ్యక్షుడు అంటున్నారని.. కరెంటు 24 గం టలు కావాలా? 3 గంటలు కావాలా? మళ్లీ చీకటి రాజ్యం రావాలా? అనేది తేల్చు కోవాలని సూచించారు. కాంగ్రెస్ ఎ ప్పుడూ కరెంటు ఇవ్వలేదని, నేడు తా ము ఇస్తుంటే అడ్డంపడుతున్నదని విమర్శించారు. ధరణి వచ్చాక ఎవరి భూమి వారికి ఉన్నదని, నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్లు పూర్తవుతున్నాయని చెప్పారు. రా హుల్‌గాంధీ సహా కాంగ్రెస్ నేతలందరూ ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామని అంటున్నారని మండిపడ్డారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని హెచ్చరించారు.

చిన్నయ్యకు పెద్ద మెజార్టీ ఇవ్వండి

డబ్బు కట్టలతో వచ్చే కాంగ్రెస్ నేతలను నమ్మొద్దని ప్రజలకు సీఎం కేసీఆర్ సూచించారు. చెన్నూరులో చెల్లని రూపాయి.. బెల్లంపల్లిలో చెల్లుతదా? అని ప్రశ్నించారు. బెల్లంపల్లి ప్రజలు తెలివైన వారని, నిత్యం ప్రజల్లో ఉండే చిన్నయ్యను గెలిపించాలని కోరారు. నలుగురు తలమాసినోళ్లు అమ్ముడు పోయినంత మాత్రాన మనకేమీ ఫరక్ పడదని, బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలే బాసులని స్పష్టంచేశారు. దుర్గం చిన్నయ్య చాలా మంచి వ్యక్తి అని, ఆయన వెనకున్న పార్టీని చూసి బెల్లంపల్లి ప్రజలు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. చిన్నయ్య అడిగిన ఇంజినీరింగ్ కాలేజీ, గురుకులాలు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. బెల్లంపల్లిలో 10 వేలమందికి ఇండ్ల పట్టాలిచ్చామని, మిగిలినవారికి కూడా ఇస్తామని చెప్పారు. బెల్లంపల్లి ఎమ్మెల్యేగా చిన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## డిసెంబర్‌లో విజయోత్సవ సభ

ఇందిరాగాంధీ, ఎన్టీ రామారావు వంటివారు కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. మేం అంతకన్నా పెద్దవాళ్లం కాదు. ఎవరైనా ఎప్పుడో ఒకప్పుడు కుర్చీ దిగాల్సిందే. దీనికి ఫెవికాల్ కానీ, ఫెవిక్విక్ కానీ లేదు. ఐదేళ్లకోసారి వచ్చే పరీక్షలో పాస్ కావాల్సిందే.

అపోహలు పటాపంచలు

బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఎన్నో అపోహలు ఉండేవని, కరెంటు ఉంటుందా? పెట్టుబడులు వస్తాయా? అసలు వీరికి పాలన చేతనవుతుందా? అని అనుమానాలు వ్యక్తం చేశారని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. వాటన్నింటినీ పటాపంచలు చేశామని పేర్కొన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో మొదటి 6 నెలలు కుదురుకోవడానికే సమయం పట్టిందని, కొవిడ్‌తో రెండేండ్లు పోయిందని చెప్పారు. మళ్లీ ఎన్నికలు రావడంతో నికరంగా ఆరేండ్లు మాత్రమే పనిచే సే అవకాశం వచ్చిందని చెప్పారు. 2014లో తాను పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించి హైదరాబాద్‌లో భూముల ధరలు పడిపోవని, ఎవరూ భూములను అమ్ముకోవద్దని చెప్పినట్టు తెలిపారు.

స్వీయ ధ్రువీకరణ విధానం

రాష్ట్రం ఏర్పడిన కొత్తలో సీఎం కేసీఆర్ వివి ధ పారిశ్రామికవేత్తల సంఘాలతో 7 గంటలపాటు సుదీర్ఘ సమావేశం నిర్వహించిన అనంతరం అధికారులను పిలిచి సమయానికి అనుమతులు ఇస్తున్నారా? ప్రశ్నించారని, మౌలిక సదుపాయాలు, విద్యుత్తు సరఫరా తదితర అంశాలపై సీఎం అడిగిన ప్రశ్నలకు అధికారులు సరైన సమాధానం చెప్పకపోయారని గుర్తుచేశారు. అసలు అనుమతుల కోసం పారిశ్రామికవేత్తలు మన దగ్గరికి ఎందుకు రావాలి? అని ప్రశ్నించినా జవాబు ఇవ్వలేకపోయారని చెప్పారు. దీంతో అదేరోజు పరిశ్రమల అనుమతులకు టీఎస్ ఐపాస్ పేరుతో స్వీయ ధ్రువీకరణ విధానాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు.

50 వేల మంది మార్చ్‌చేసి ఆంధ్రావాళ్ల ఆస్తులన్నీ తీసుకుంటారట కదా. ఆంధ్రావాళ్లను తన్ని తరిమిమేస్తారట కదా.. నాకు వాట్సాప్‌లో మెసేజ్ వచ్చిందని మహిళా పారిశ్రామికవేత్త ఒకరు అప్పట్లో నన్ను అడిగారు. మాది స్టేట్ ఫైటే తప్ప స్ట్రీట్ ఫైట్ కాదని ఆమెకు చెప్పాను. ఎలాంటి పంచాయితీలు ఉండవని భరోసా ఇచ్చా.

%--% మంత్రి కేటీఆర్

పది నిమిషాలు కరెంటు పోతేనే మెసేజ్‌లు

గతంలో 10 గంటలు కరెంటు పోయినా అడిగేవారే కారని, ఇప్పుడు 10 నిమిషాలు పోతేనే ప్రజలు తట్టుకోలేక మెసేజ్‌లు పెడుతున్నారంటే 24 గంటల కరెంటుకు ఎంతలా అలవాటుపడ్డారో అర్థం చేసుకోవచ్చున్నారు. ఇది తాము సాధించిన విజయమని సంతోషం వ్యక్తంచేశారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో మన తలసరి ఆదాయం 1.14 లక్షలు. ఇప్పుడదని 3.17 లక్షలకు పెరిగిందని చెప్పా రు.

ఆ విమర్శలు అర్థరహితం

కుటుంబ పాలన విమర్శలపైనా స్పందించిన కేటీఆర్.. రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3.17లక్షల కోట్లకు పెరిగిందని, ఈ లెక్కన చూస్తే తమ కుటుంబం ఒక్కటే బాగుపడినట్టా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిడితే 4 ఓట్లు వస్తాయన్న ఆలోచన తప్ప విపక్షాలకు మరొకటి లేదని మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయలేదు కాబట్టి బీజేపీతో తాము కలిసిపోయామ న్న విమర్శల్లో వాస్తవం లేదన్నారు. తాము ఎవరికీ బీ టీం కాదని, తెలంగాణ ప్రజలకు ఏ టీం అని స్పష్టంచేశారు. 'రైతుబంధు'ను నాలుగైదు ఎకరాలకు పరిమితం చేసే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. కాళేశ్వరంలో రూ. లక్షకోట్ల అవినీతి జరిగిందన్న రాహుల్‌గాంధీ ఆరోపణలు అర్థరహితమని కొట్టిపడేశారు. ఎన్డీయేలోనో, 'ఇండియా' కూటమిలోనో తాము ఉండాలని అనుకోవడం లేదన్నారు.

నేను దావోస్ వెళ్లినప్పుడు హోటల్‌లో మంచినీళ్ల బాటిల్ కావాలని అడిగితే బాత్‌రూంలో ట్యాప్ వాటర్ తీసుకుని తాగాలని చెప్పారు. అక్కడ వ్యర్థ జలాలను శుద్ధిచేసి తాగుతున్నారు. వాటికి అక్కడ జ్యూరిక్ వాటర్ అంటారు. మనకా బాధ లేదు.

'పవర్‌ఫుల్ తెలంగాణ' ఆవిష్కరణ

తెలంగాణ ఏర్పడిన తర్వాత విద్యుత్తురంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు, ఇతర రాష్ట్రాల్లోని విద్యుత్తు రంగ దీనస్థితి పై విద్యుత్తుశాఖ ఏడీఈ తుల్జారాంసింగ్ ఠాకూర్ వివిధ పత్రికల్లో రాసిన విశ్లేషణాత్మక వ్యాసాలతో కూడిన సంకలనం 'పవర్‌ఫుల్ తెలంగాణ'ను బుధవారం మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు.

స్టేబుల్ గవర్నమెంట్ వల్లే పెట్టుబడులు

రాష్ట్రంలో స్టేబుల్ గవర్నమెంట్.. ఏబుల్ లీడర్‌షిప్ ఉండడం వల్లే మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి పెట్టుబడులు తరలివస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విపక్షాలు తరచూ ఆరోపిస్తున్నాయని, తాము అప్పులు తెచ్చి ఉత్పాదక రంగాలపై పెడుతున్నట్టు తెలిపారు. విద్యుత్తు సమస్య నివారణకు పవర్ ఇన్‌స్టాల్డ్ సామర్థ్యాన్ని 7 వేల మెగావాట్ల నుంచి 24 వేల మెగావాట్లకు పెంచేందుకు అతిపెద్ద పవర్ ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్టు వివరించారు. ఇది అప్పుకాదని, ఉత్పాదక పెట్టుబడి కిందకు వస్తుందని తెలిపారు. అప్పులు అధికంగా ఉన్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ 23వ స్థానంలో ఉన్నదని చెప్పారు. మోదీ కన్నా ముందు పాలించిన 14మంది ప్రధానులు 56 లక్షల కోట్లు అప్పు చేస్తే, మోదీ ఒక్కరే 112 లక్షల కోట్లు అప్పు చేశారని గుర్తుచేశార్ను.

## ఎస్సీ వర్గీకరణకు
# కేంద్రం ఓకే?

ఢిల్లీ వర్గాలు. ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగకుండా బీఆర్ఎస్ చేసిన పోరాటంతో మోదీ సర్కారు దిగొచ్చినట్టు సమాచారం. త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టనున్నట్టు ఢిల్లీ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పోరాటంతో కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టంగా మార్చింది. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణపై దిగొచ్చినట్టు తెలిసింది. సుదీర్ఘ కాలంగా సాగుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని తెలంగాణ ఉద్యమం సమయం నుంచే బీఆర్ఎస్ పోరాడుతున్నది. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపారు.

అలుపెరుగని పోరాటం

ఎస్సీ వర్గీకరణ అంశంపై కేంద్రంతో తేల్చుకొనేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు 2017 మార్చి 5న రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలకు లేఖలు రాశారు. 2018 మార్చి 14న అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్రాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టులో ఇబ్బందులు ఉండటంతో అప్పటి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని వెంటపెట్టుకొని ప్రధాని నరేంద్రమోదీని కలిసి ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున లేఖ ఇచ్చారు. అప్పటికే రాష్ట్ర క్యాబినెట్‌లో తీర్మానం ఆమోదించారు. ఎస్సీల రిజర్వేషన్ కోటాను పెంచాలని, కుల గణన కూడా చేపట్టాలని 2021 అక్టోబర్ 5న అసెంబ్లీలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ కోటాను 15 శాతానికి మించి పెంచాలని కోరారు.

## సర్వే తీరు మారింది

**హైదరాబాద్, నవంబర్ 8 (అక్షరం న్యూస్)**

ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుంది. మీరెవరికీ ఓటేస్తారు. తెలంగాణలో గెలిచే పార్టీ ఏంటీ? కింద పేర్కొన్నవారిలో ఏ అభ్యర్థి గెలుస్తారు? అంటూ ఒకప్పుడు పొలిటికల్ ఏజెన్సీల స్థానికంగా తిరుగుతూ సర్వే చేసేవారు. కానీ అందుబాటులోకి వచ్చిన డిజిటల్ మీడియా ప్లాట్‌ఫాంలపై ప్రతి ఒక నెటిజన్ సర్వే నిపుణుడి అవతారం ఎత్తుతున్నాడు. అలా సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుత అసెంబ్లీ తీరుతెన్నులు, పార్టీల స్థితిగతులు, రాజకీయ నాయకుల భవితవ్యాన్ని తెలుసుకునే పనిలో పడ్డారు. ఒకప్పుడు సంప్రదాయ సర్వే విధానాల కంటే కంటే వేగంగా, ఎక్కువ మంది డిజిటల్ సర్వేలలో పాల్గొంటుండగా, జనాల నుంచి వచ్చే స్పందన కచ్చితత్వంతోనే ఉంటుంది. అయితే కొంత మంది నెటిజన్లు పార్టీలను అభిమానిస్తూనే పర్సనల్ వేదిక ద్వారా ఈ తరహా సర్వేలు నిర్వహిస్తూ ప్రజా నాడీ తెలుసుకునే వారు కూడా ఉన్నారు.

విస్తృతంగా వ్యాప్తి చెందిన సోషల్ మీడియా అసెంబ్లీ ఎన్నికల్లోనూ వినియోగిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా అభ్యర్థుల ప్రచారం, రాజకీయ అంశాలను మాత్రమే పంచుకునే స్థాయిలో నుంచి%ా% యూజర్ల అభిప్రాయాలు, మనోగతాన్ని తెలుసుకునే సర్వే వేదికలు నిలుస్తున్నాయి. సాధారణ పొలిటికల్ సంబంధిత విషయాల కంటే రాజకీయ పరమైన అంశాలపై జనాల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా యూజర్లు గణనీయంగా పెరిగిన తరుణంలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాలు, పార్టీలు చేసిన అభివృద్ధి, నాయకుల పనితీరును సోషల్ మీడియా వేదికనే ఆడిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో డిజిటల్ మీడియా మాధ్యమాలను సర్వే చేసేందుకు వేదికలుగా చేసుకుని నిర్వహిస్తున్నారు.

సర్వే వేదికలుగా సోషల్ మీడియా

ఎక్కువ మంది యూజర్లు ఉండే ఇన్‌స్టా, యూట్యూబ్, ఎక్స్(ట్విట్టర్) వంటి మాధ్యమాలను ఇప్పుడు సర్వే వేదికలుగా మారిపోతున్నాయి. ఫాలోవర్స్ లెక్కన పొలిటికల్ స్టేటస్ తెలుసుకునేందుకు నెటిజన్లు వినియోగిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఫలానా పార్టీ గెలుస్తుందా? ఈసారి ఎన్నికల్లో ఏ పార్టీకి మీరు ఓటు వేస్తారు? సీఎం అభ్యర్థిగా ఎవరూ ఉండాలి? ఇలా ప్రస్తుత రాజకీయాల చుట్టూనే తిరుగుతున్నాయి. దీంతో సోషల్ మీడియాలో వినియోగించే వారంతా సర్వేలో వ్యక్తిగత అభిప్రాయాలను తెలుపుతున్నారు.

నిజానికి ఎన్నికలు వచ్చాయంటే పొలిటికల్ ఏజెన్సీలు, సర్వే సంస్థలు పార్టీలను ఆశ్రయించి, ఇంటింటికి, గ్రామాలు, పట్టణాలు, సంబంధిత నియోజకవర్గంలో తిరుగుతూ స్థానికుల అభిప్రాయాలు సేకరించడం, వాటి ఫలితాలను ఆయా పార్టీలకు అందజేయడం షరా మామూలే. కానీ సోషల్ మీడియా అకౌంట్ ఉండి, ఫాలోవర్లు ఉన్న యూజర్ తప్పనిసరిగా పొలిటికల్ నేపథ్యం ఉండే విషయంపై నెటిజన్ల అభిప్రాయాన్ని తెలుసుకుంటున్నారు. ఇలా సాధారణ, సంప్రదాయ సర్వేలకు ధీటుగా సోషల్ మీడియా మాధ్యమాల్లో సర్వే ట్రెండ్ నడుస్తోంది. పొలిటికల్ అనలిస్టులు కూడా రాజకీయ నిపుణులు కూడా సోషల్ మీడియాను వినియోగించుకుని జనాల నాడీని తెలుసుకునేందుకు వాడుతున్నారు.

## కాంగ్రెస్‌ను నమ్మితే ఎండమావే

రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుంది.. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారు.. అని మంత్రి పేర్కొన్నారు.బుధవారం నేరేడ్‌మెట్ సరస్వతీ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ కార్పొరేటర్ కే శ్రీదేవి హన్మంతరావు, జీకే హన్మంతరావు, మధుసూదన్‌రెడ్డి వారి అనుచరులతో కలిసి మంత్రులు హరీశ్ రావు, మల్లారెడ్డి, అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. మల్కాజిగిరిని దత్తత తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తానని, మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలన్నారు. మైనంపల్లి నోరుందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. తనకు ఆయన లాగా దిగజారుడు మాటలు మాట్లాడటం రాదన్నారు. ఈ ప్రాంత వాసుల రెగ్యులరైజ్ సమస్యను పరిష్కరించాలని దరఖాస్తులు ఇచ్చారని గుర్తు చేశారు. పదేండ్లు ఉన్న హన్మంతరావు వారి సమస్యలు పట్టించుకోలేదన్నారు. రాజశేఖర్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపిస్తే సమస్యలన్నింటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ, తాగునీరు, కరెంట్ కష్టాలు తీర్చారని స్పష్టం చేశారు. దొరల తెలంగాణ అని కాంగ్రెస్ నేత విమర్శించడాన్ని మంత్రి దుయ్యబట్టారు. కేసీఆర్‌లో దొరతనం లేదని, ఆయన ప్రేమ%ా%దయాగుణంతో రాష్ట్రాన్ని పాలిస్తున్నారని అన్నారు. తలసరి అదాయం, ధాన్యం ఉత్పత్తి, ఐటీ ఉద్యోగాల కల్పన ప్రతి రంగంలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దారన్నారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా కోటి మందికి రూ.5లక్షల బీమా అమలు, గ్యాస్ సిలిండర్ రూ.400లకే అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. కాంగ్రెస్ లాంటి దోపిడీ దొంగలకు కాకుండా సంపద పెంచాలి%ా%పేదలకు పంచాలి అనే నినాదంతో ముందుకు సాగుతున్న కేసీఆర్ సర్కారుకు మరోసారి అండగా నిలబడాలని కోరారు. ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి నాలుగేండ్లుగా మల్కాజిగిరిని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఈఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు.కాగా.. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువకులు కార్పొరేటర్ శారదామనోధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు.

అలాగే మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డెన్‌లో నిర్వహించిన బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో సంఖేపల్లి సుధాకర్ శర్మ, సుమలత శర్మ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి దాదాపు 70 మంది నాయకులు అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

మర్రి రాజశేఖర్ రెడ్డిని మెజార్టీతో గెలిపించండి : మంత్రి మల్లారెడ్డి

మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మల్కాజిగిరికి చెడు పోయి.. మంచిరోజులు వచ్చాయన్నారు. ఎమ్మెల్యేకు రూ.6కోట్లు నిధులు వచ్చాయి.. కానీ నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఆరోపించారు. ఇక్కడి కార్యకర్తలు, నాయకులను భయపెట్టి, భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు.

నేరేడ్‌మెట్ మాజీ కార్పొరేటర్ కే.శ్రీదేవి హన్మంతరావు తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్ రెడ్డి, కార్పొరేటర్లు మీనా ఉపేందర్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేశ్, అంజయ్య, పరశురాంరెడ్డి, వెంకన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన వధూవరులకు
# టీటీడీ శుభవార్త

**హైదరాబాద్, నవంబర్ 8 (అక్షరం న్యూస్)**

నూతన వధూవరులకు టీటీడీ శుభవార్తను అందజేసింది. కొత్త జంటలకు తిరుమల శ్రీవారి ఆశీస్సులు పొందే అవకాశాన్ని కల్పించింది. పూర్తి చిరునామాతోసహా శుభలేఖ పంపితే శ్రీవారి కల్యాణ తలంబ్రాలు, పసుపు, కుంకుమ, కంకణాలు, కల్యాణ సంస్కృతి పుస్తకం, ప్రసాదాన్ని పోస్టులో పంపుతారు.%గతంలోనే ఈ విధానం అమల్లో ఉండగా, కరోనా కారణంగా టీటీడీ నిలిపివేసింది. ఇప్పుడు ఈ విధానాన్ని పునఃప్రారంభించారు. శ్రీ వేంకటేశ్వరస్వామి, ఈవో ఆఫీస్, టీటీడీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, కేటీరోడ్, తిరుపతి –517501 అనే చిరునామాకు నూతన వధూవరుల వివరాలను పంపాలి. వివాహ ముహుర్తానికి నెలరోజుల ముందుగా వాటిని పంపాల్సి ఉంటుందని టీటీడీ పేర్కొన్నది.

## కొత్తపల్లి పుష్పలత జ్ఞాపకార్ధం వనవాసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 8**
వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయం విద్యార్థులకు కొత్తపల్లి పుల్లయ్య సతీమణి పుష్పలత జ్ఞాపకార్థం వారి మనవడు కరుటూరి సతీష్ విద్యార్థులకు పరీక్ష ప్యాట్స్ నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్స్ రబ్బర్స్ మరియు ఒక సంవత్సరం డిష్ బిల్లుతో పాటు విద్యార్థులకు ఒక పూట భోజనమును ఏర్పాటు చేశారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంధం రవి పుప్పాల రమణ తోకల గణేష్ కర్నాటి నవీన్ గొర్రె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ పట్టణ, మండల కమిటీ సమావేశం



**సూర్యాపేట/ నేరేడుచర్ల0 నవంబర్ 8 (అక్షరం న్యూస్):-**
హుజూర్నగర్ నియోజకవర్గ సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి నామినేషన్ ఈనెల 10న జరుగు కార్యక్రమం జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు. బుధవారం నేరేడుచర్ల లోని అరి బండి భవన్లో జరిగిన పట్టణ, మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సిపిఎం అభ్యర్థి మల్లు లక్ష్మీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రాన్ని 9 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో ప్రజలను మోసం చేసిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, పేదలకు పక్కా గృహాలు కట్టించలేదని, ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. దళిత, గిరిజనులకు మూడెకరాల భూమి ఇవ్వకపోగా దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసిందన్నారు. ప్రజలను మోసం చేయుటకు సంక్షేమ పథకాల పేరుతో ఆర్భాటం చేస్తూ ఓట్లు అడుగుతున్నారని దుయ్యబట్టారు.బిజెపి మతోన్మాద పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, మనువాదాన్ని అమలు జరుపుటకు భారత రాజ్యాంగ ని మార్చి ఈ దేశం లౌకిక తత్వానికి తూట్లు పొడుచుటకు ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ మరియు మండల కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, మరి నాగేశ్వరావు కుంకు తిరుపతయ్య, ఎడ్ల సైదులు, మీనయ్యా, అల్వాల శ్రీధర్, మచ్చ సోమయ్య, చలసాని అప్పారావు, కట్ట మధు నాగ సైదులు రాణమ్మ వరలక్ష్మి రాములమ్మ కృష్ణవేణి దేవయ్య పఠాన్ జానీ, వెంకన్న కోటయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


## విశ్వరూప మహాసభ కరపత్రాల ఆవిష్కరణ





**సూర్యాపేట/నేరేడుచర్ల/నవంబర్ 08 (అక్షరం న్యూస్):-**
హైదరాబాదులో ఈనెల 11మాదిగల విశ్వరూప మహాసభకు అధిక సంఖ్యలో నాయకులు తరలి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధాల సంఘాల జిల్లా నాయకులు నియోజకవర్గ స్థాయి నాయకులు మండల నాయకులు పిలుపునిచ్చారు నేరేడుచర్ల మండల కేంద్రంలోని దర్శించర్ల గ్రామంలో కందులూరు గ్రామంలో బుధవారం విశ్వరూప మహాసభ కరపత్రాలు ఆవిష్కరించి చేశారు పార్లమెంటు సమావేశాలలో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ టౌను ఇంజమూరి పున్నయ్య మాదిగ మండల కన్వీనర్ ఎడవల్లి అరుణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సైదులు మాదిగ అదే మాదిరిగా కొన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు దోరేపల్లి వెంకటేశ్వర్లు నన్నెపంగు శీను శంకర్ కళ్యాణ్ సైదులు ముత్తయ్య రాపోలు వెంకన్న మహిళ కార్యకర్తలు విద్యార్థి విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విశ్వరూప మహాసభ జయప్రద చేయాలని కోరుకున్నారు

## అభివృద్ధి పథంలో ములుగు నియోజకవర్గం బిఆర్ ఎస్ పూనుగోండ్ల లో బీ.ఆర్.ఎస్ ఎన్నికల ప్రచారం



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం /నవంబర్-08(అక్షరం న్యూస్)**
గంగారం మండలం లో ని పూనుగోండ్ల గ్రామపంచాయతీ పరిధిలోమామిడి గూడెం గ్రామానికి చెందిన జనగాం రవీన్ ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ ములుగు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరచారని అన్నారు. గడపగడపకు బీ.ఆర్.ఎస్ అనే నినాదంతో ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్తూ ప్రచారంలో దూసుకు వెళ్తున్నామన్నారు. రెండు వేల పదహారు రూపాయల పింఛన్ దేశంలో ఎక్కడా లేదని,కేవలం తెలంగాణలో మాత్రమే ఇస్తున్నారని ప్రజలకు గుర్తు చేస్తున్నామన్నారు. దాదాపుగా ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వం యొక్క పథకాలు అందుతున్నాయని తెలియజేశారు. సిరిసిల్లలో నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ లు అందాయని ఇది కేవలం కేసీఆర్ ప్రభుత్వంతోటే సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు పెండ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో లబ్ది పొందుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాంధేర్ల సారయ్య మేడారం డైరెక్టర్ బండి వీరాస్వామి దుర్గం లక్ష్మయ్య రవి కుమార్ (కిరాణం) దుర్గం వేణు దుర్గా భవాని ట్రేడింగ్ కంపెనీ చేన్నూరి దీలీప్ జనగాం సారయ్య వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**హనుమకొండ/ పరకాల/నవంబర్ 08,అక్షరం న్యూస్.**
హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏపీఎం రమాదేవి. వారు మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మొదటి రకం వరి ధాన్యానికి రూ.2203, రెండవ రకానికి రూ. 2183 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో వేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఏ పంటకు విలువ ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జ్యోతి, సి సి రాజు, వివో మహేశ్వరి సంఘం పెండ్లి భారతి, శోభారాణి, హరిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అందించిన ఆర్థిక సహాయం



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 8(అక్షరం న్యూస్)**
కరకగూడెం మండలం, తాటిగూడెం గ్రామ పంచాయతీలోని, గాంధీనగర్ గ్రామానికి చెందిన జిమ్మిడి రవీందర్ ఇటీవల ప్రమాదం స్థితిలో మరణించిన విషయం తెలుసుకొని, వారి దశదిన కర్మలకు నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు జిమ్మిడి నీరజ పిల్లలకి 10000 ఆర్థిక సహాయం అందించిన క్లాస్మేట్స్ , ఆ కుటుంబానికి అండగా ఉంటామని క్లాస్ మెన్స్ ఫ్రెండ్స్ అందరూ నీరజాకు మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనగం సురేష్ బిక్షపతి రాజ్ కుమార్ అశోక్ సంపత్ ప్రకాష్ రామకృష్ణ శ్రీధర్ రాజ్యలక్ష్మి కిరణ్ బాలకృష్ణ రవి ఆకాష్ మనోహర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం




**జ్యోతి నగర్ నవంబర్ 8 /పెద్దపల్లి జిల్లా /అక్షరం న్యూస్:**
గోదావరిఖని లయన్స్ క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా సుమారు 100 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ జయ ప్రకాష్ చౌడా గోదావరిఖని స్ఫూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంధినేని గోపాల్ రావు సెక్రటరీ లయన్ బొల్లి రవికుమార్ లయన్ గుంత వినోద్ తదితరులు పాల్గొన్నారు. లయన్ నార్ని రంగారావు కిరణ్మయి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించామని గోపాలరావు తెలిపారు.

## దశదిన కర్మలకు హార్దిక సహాయం చెసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మహబూబాబాద్ జిల్లా గంగారం నవంబర్ 08(అక్షరం న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని మడగూడెం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన మడగూడెం వాస్తవ్యులు బుర్క సక్కుబాయమ్మ భర్త బుచ్చయ్య వారి కుటుంబాన్ని పరామర్శించిన మండలంపార్టీ అధ్యక్షుడు ఇర్పసూరయ్య ఆమె భర్తకు 10000/ రూపాయలు ఆర్థిక సాయంగాఅందించారు బిఆర్ఎస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో గంగారం మండల ప్రధాన కార్యదర్శి. జంగాలపల్లి సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ ఉమ్మడి కొత్తగూడెం మండలం సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, కోమట్లగూడెం సర్పంచ్ గోగ్గల సుగుణ లక్ష్మయ్య ఉమ్మడి మండలాల సహకారసంఘం డైరెక్టర్ దుర్గం సమ్మయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చేన్నూరి వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ మాధారపు సతీష్ జనగం వెంకన్న దుర్గం నారాయణ దుర్గం కృష్ణ జాడి సాంబయ్య రాజం ధర్మయ్య జనగాం సమ్మయ్య గంగారం మండల సోషల్ మీడియా జనగం రవి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కుల,మత,భాష భేదాలను సమైక్యంగా నింపేది క్రీడలు

మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,నవంబరు8, (అక్షరం న్యూస్): అనేక సాంస్కృతుల సమ్మేళనమే క్రీడామైదానాలను ఇంకా వర్గ,మత,బాషా బేధాలను సమైక్యంగా నిలపగల శక్తి క్రీడాకారులు,క్రీడలకే మాత్రమే ఉందని రామకృష్ణపూర్ జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ఎం వి.సంపత్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లాలోని మందమర్రి మండలంలో గల రామకృష్ణపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ ఆవరణలో బుధవారం నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్-19 బాల,బాలికల ఉమ్మడి అదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సెలెక్షన్స్ లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఆ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.ఆ పోటీల్లో ఉమ్మడి జిల్లా నుంచి సుమారు150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఆ నేపథ్యంలోనే ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ బాబురావు,ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కనపర్తి రమేష్ లు అక్కడి పోటీలకు వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.దాంతో అక్కడి సంబంధిత పోటీలను ప్రారంభించారు.ఆ పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి ఎంపికైన క్రీడాకారులను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శైలజ అభినందించారు.కాగా మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్లు విజయకేతనం ఎగురవేయలని క్రీడాకారులకు సూచించారు.ఆ కార్యక్రమంలో పాఠశాల పీడీ సదానందం,కోచ్ అరవింద్,పిఈటిలు రాజలింగు,సారంగపాణి,గౌరమ్మ,సుదీప్,సీనియర్ క్రీడాకారులు రమేష్,సంతోష్,పాఠశాల ఉపాధ్యాయులు,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ విజయాన్ని ఏశక్తీ అడ్డుకోలేదు

### నడికూడ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేసిన చల్లా జ్యోతి..







**హనుమకొండ/ పరకాల/నవంబర్ 08,అక్షరం న్యూస్.**
అనునిత్యం ప్రజల మధ్యలో ఉండే నాయకుడు పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. బుదవారం నడికూడ మండలం కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ మహిళలు మంగళహారతులతో, ఘన స్వాగతం పలికారు. గడప గడపకి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో ఆమె మాట్లాడుతూ నియోజవర్గన్ని అభివృద్ధి పథంలో ఉంచిన నాయకుడు చల్లా ధర్మారెడ్డికి ప్రతిఒక్కరూ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అనునిత్యం ప్రజల కష్ట సుఖాల్లో ఉండే నాయకుడికి ఓటువేసి పరకాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అభివృద్ధిలో రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహిళకు తెలంగాణ రాష్ట్రం భరోసాగా నిలిచిందన్నారు. మహిళలు మరోసారి ఆశీర్వదించి చల్లా ధర్మారెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ఓపెన్



**మెదక్ ,బ్యూరో, చిలిపిచేడ్, నవంబర్ ,8 (అక్షరం న్యూస్)**
చిలిపి చెడ్ మండలంలో టిఆర్ఎస్ ఆఫీస్ ఎమ్మెల్సీ వెంకట్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్చేతుల మీదుగా ఓపెన్ చేయడం జరిగింది ఇందులో ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ విశ్వంభస్వామి సర్పంచుల పురం అధ్యక్షుడు లక్ష్మి దుర్గా రెడ్డి మరియు ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ పార్టీ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి వివిధ మండలానికి వచ్చిన సర్పంచ్లు ఉప సర్పంచ్లు మరి కార్యకర్తలు పెద్ద ఎత్తున మీటింగ్ జరుపుకోవడం జరిగ

## కడియం గెలుపు కోసం గ్రామాల్లో విస్తృత ప్రచారం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/,( అక్షరంన్యూస్ ) నవంబర్ 8 :**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకోసం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, మండల సమన్వయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓటరు విభజన కార్యక్రమం చేపట్టారు. బుధవారం బానా జీ పేట, ఎల్లారెడ్డిగూడెం, శ్రీమన్నారాయణ పురం, నిడి గొండ, పడమట గూడెం, పతే షాపూర్, ఇబ్రహీంపురం, లక్ష్మీ తండ, గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. కడియం శ్రీహరిని గెలిపించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షడు బొల్లం అజయ్, మాజీ జడ్పీటీసీ, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, జనగా మ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, నాయకులు నామాల బుచ్చయ్య, వై.కుమార్ గౌడ్, మల్కపురం లక్ష్మయ్య, గోరిగ రవి, మడి కంటి మధు,యూత్ మండల అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, నాయకులు హుస్సేన్ నాయక్, లోక్కుంట్ల సృజన్ కుమార్, ముసిపట్ల అశోక్, ఎడ్ల బాలరాజు, తిరుపతి, మహిళా నాయకురాలు మడ్లపల్లి సునిత, తిప్పారపు మమత, రమ్య బాబురావు, బండి కుమార్, సోషల్ మీడియా మండల ఇంచార్జీ జోగు శ్రీకాంత్, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా సోమరపు నామినేషన్

### జన సంద్రమైన ప్రధాన కూడళ్లు





**జ్యోతి నగర్ నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్వతంత్ర అభ్యర్థి గా రంగంలోకి దిగిన సోమారపు సత్యనారాయ ఈ రోజు అట్టహాసంగా నామినేషను వేశారు. ఎన్టిపిసి లోని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో ఆయన రామగుండం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా తన నామినేషన్ దాఖలు చేశారు .తన యొక్క అనుచరులు, అభిమానులు మరియు ప్రజలు భారీ ఎత్తున నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు,స్వతంత్ర అభ్యర్థిగాపోటీ చేస్తున్న సోమవారం సత్యనారాయణ ప్రత్యర్థులకు దీటుగా ప్రచారంలోముందుకు సాగుతూ నే ఈ రోజు నామినేషన్ వేయడం జరిగింది. భారీగా తరలి వచ్చిన తన అభిమానులతో కలిసి ప్రధాన కూడలిలో తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ రామగుండం ప్రజలు తనకి ఎప్పుడూ మద్దతుగా నిలిచారని గతంలో ఏ విధంగా అయితే నన్ను స్వతంత్ర అభ్యర్థి గా నన్ను గెలిపించారొ, ఈసారి కూడా తప్పకుండా తిరిగి నన్ను స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తారనె నమ్మకం నాకు ఉంది అని.అవి నీతి పరులకు, గూండాలకు, కబ్జాదారులకు,రామగుండం ప్రజలు భయపడరని ,అవినీతి రహిత పాలన, అభివృద్ధి కోసం పాటుపడే నాయకునికి ప్రజలు మరొకసారి ప్రజలు పట్టం కడతారని,ప్రజలకి నా పైన పూర్తి విశ్వాసం ఉందని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని,గెలిచాక యువకులకు, మహిళలకు, స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి వారు జీవితంలో ఎదగడానికి సహకరిస్తానని తెలిపారు.తాను అధికారంలోకి వక్చాక మిగిలిపోయిన అన్ని పనులు పూర్తి చేసి రామగుండం నియోజకవర్గాన్ని తెలంగాణలోనే ఆదర్శ నియోజవర్గం గా తీర్చి దిద్దుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య మాజీ మేయర్ రాజమణి,కుసుమ,మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ,కోదాటి ప్రవీణ్,వడ్లూరి రవి,రవి నాయక్,మామిడాల చంద్రయ్య,కిషన్ రావు,వీరన్న,పత్తి సంజీవ్, సుభాష్, నారాయణ రెడ్డి,బిక్షపతి,చంద్రశేఖర్ గౌడ్,సంపంగి శ్రీనివాసు,కమల్ గౌడ,రాజుడేవిడ్,రాయ మల్లు,రమణారెడ్డి,సురేష్ అడ్వకేట్ సురేష్,రాయాలింగు,పాశం రాజు,వీరేశం,సునిల్,సురెందరు,అరవిందు,కిషోర్,సురేష్,రాకేష్ వాసు,కృప,శ్యామ్ రాజ్, రవి,నిఖిల్,యశ్వంత్,ప్రకాష్,కార్తీక్,వరుణ్,సంపత్,రాజు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్ని

# మీ గ్రామాలలో దళిత బంధు వచ్చిందా....

### బీసీ బంధు, గృహలక్ష్మి డబ్బులు పడ్డాయా..
### ప్రజా సంక్షేమం కోసం కమలం పువ్వు గుర్తు..
### ఎమ్మెల్యేగా గెలిపించండి మీ సంక్షేమమే నా లక్ష్యం..
### బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు.





**హనుమకొండ/ పరకాల/నవంబర్ 08,అక్షరం న్యూస్.**

దళిత బంధు, బీసీ బంధు ,గృహలక్ష్మి మీ కుటుంబ సభ్యులకు వచ్చాయా అని డాక్టర్ కాళి ప్రసాద్ రావు ప్రజలను ప్రశ్నించారు. బుధవారం డాక్టర్ కాళీ ప్రసాద్ రావు వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. వెంకటేశ్వర్ల పల్లి కాషాయ రంగుతో ఉత్సాహంగా మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్ కు మంగళహారతులతో స్వాగతం పలికి కోలాటాలు, డప్పు చప్పులతో ఉత్సాహంగా ప్రచారం ప్రారంభించారు. వెంకటేశ్వర్ల పల్లి మీదుగా నార్లపూర్, చర్లపల్లి ,ముస్తాలపల్లి గ్రామాల మీదుగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో దళితులకు అన్యాయం చేసిన ధర్మారెడ్డిని, బీసీలకు అన్యాయం చేసిన ధర్మారెడ్డిని, ఇల్లు లేని నిరుపేదలను మోసం చేసిన ధర్మారెడ్డిని మనందరం రాబోయో ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి నర్సంపేట ప్రజలను మోసం చేశాడని, అదే విధంగా వరంగల్ వేస్ట్ ప్రజలను మోసం చేశారని ఇప్పుడు పరకాల ప్రజలు మోసం చేసేందుకు వచ్చాడని బిఆర్ఎస్ మీద కోపంతో కాంగ్రెస్ ఓటేస్తే పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు ఉంటుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపి పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మీరు గెలిపించే పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒక బీసీ బిడ్డ అని ముఖ్యమంత్రి కూడా ఒక బీసీ బిడ్డ అని గుర్తు చేశారు. వడ్డించేవాడే మనవాడైతే ఏ బంతిలో కూర్చున్నా సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. బీసీ బిడ్డ సీఎం అయితే మన అందరం తెలంగాణలో బాగుపడతామని గుర్తు చేశారు.ఈ ప్రచారంలో ఆయనతో పాటు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, కాచం గురు ప్రసాద్, రాష్ట్ర, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం చెయ్యాలి.

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కే. సీతారామరావు .

**నాగర్ కర్నూల్ నవంబర్ 8(అక్షరం న్యూస్)**

జిల్లా లో వానాకాలం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కే. సీతారామ రావు ఆదేశించారు. బుధవారం ఉదయం నాగర్ కర్నూల్ ఐ.డి. ఓ.సి ప్రజావాణి హాల్లో వానాకాలం ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార సంఘం, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐ.కే.పి., పి. ఎ.సి.ఎస్ వరి ధాన్యం కొనుగోలు ఇంఛార్జి లు, రైస్ మిల్ అసోసియేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. జిల్లాలో త్వరలో వరి కోతలు ప్రారంభం అవుతాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈసారి ఎ గ్రేడ్ రకం వరి క్వింటాలుకు రూ. 2203/- లు సాధారణ రకం ధాన్యానికి రూ. 2183/- ఇవ్వడం జరిగిందన్నారు. వానాకాలం సాగు ద్వారా జిల్లాలో 1.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనాలు వేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అయితే ఇవి అవసరాన్ని బట్టి ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే అందుకు ఒక ప్రణాళిక ఉండాలని సూచించారు. ఐ.కే.పి. ద్వారా 12 సహకార సంఘం ద్వారా 204 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వరి కోతను రైతులు అందరూ ఒకేసారి కాకుండా విడతలవారీగా వరికోత చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ విస్తిర్ణాధికారులను సూచించారు. ముందు కోత చేసే వారికి ముందుగా టోకన్ లు ఇవ్వాలని తెలిపారు. ధాన్యం లారీని ఏ మిల్లుకైతే ముందుగా ట్యాగింగ్ చేశారో అదే మిల్లుకు వెళ్ళాలని అలా కాకుండా వేరే మిల్లుకు వెళితే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పలిన్ లు, గన్ని బ్యాగులు, రైతులకు తాగునీరు, మరుగుదొడ్లు, వంటి కనీస సౌకర్యాలు ఉండాలని ఆదేశించారు. ఏరోజుకు ఆరోజు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఓ.పి.యం.ఎస్ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, తద్వారా రైతులకు డబ్బులు సకాలంలో అందేవిధంగా వీలు ఉంటుందన్నారు. తాలు



ఎక్కువగా ఉండకుండా వరి ధాన్యాన్ని తూర్పారబెట్టడం, యంత్రాల ద్వారా కోత చేసేటప్పుడు ఫ్యాన్ విధిగా నడిపించడం , ఎండలో ఆరబెట్టడం జరిగేవిధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. తేమ శాతం 17 కు మించకుండా బాగా ఆరబెట్టిన ధాన్యం తీసుకురావాలని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సారి అన్ని రైస్ మిల్లులకు ధాన్యం ఇవ్వబడదని, సి.యం.ఆర్ రైస్ ఎఫ్.సి ఐ. ఎవరైతే లక్ష్యం మేరకు ఇచ్చారో వారికి మాత్రమే కేటాయించనున్నట్లు తెలిపారు. 20 రోజుల్లో సి.యం.ఆర్ రైస్ లక్ష్యం మేరకు పూర్తి చేస్తే అప్పుడు ధాన్యం కేటాయిస్తామని అంతవరకు కేటాయించడం జరగదన్నారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింగ్ రావు, వ్యవసాయ శాఖ ఇంఛార్జి అధికారి చంద్రశేఖర్, సివిల్ సప్లై అధికారి స్వామి కిరణ్, డి.సి. ఓ. పత్యా నాయక్, డి.యం. సివిల్ సప్లై బాలరాజు, రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారులు, ఐ.కే.పి కేంద్రాల ఇంఛార్జి లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, కోఆపరేటివ్ శాఖ కొనుగోలు కేంద్రాల ఇంఛార్జి లు తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించండి..

### పొంగులేటి ప్రధాన అనుచరుడు
### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్..





**ఖమ్మం/తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)**

యాదవ కురుమల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన గొప్ప వ్యక్తి పొంగులేటి శీనన్న అని, పదవి ఉన్నా లేకున్నా, అధికారం ఉన్నా లేకున్నా, నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల హృదయ%శీ%లో నిలిచిపోయిన సేవా తత్పరుడు మంచి వ్యక్తి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలిపించాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కొరకు పిండిప్రోలు గొర్రెల సంఘం అధ్యక్షులు దొడ్డ గురవయ్య అధ్యక్షతన మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేస్తానని,

కురుమ యాదవులను కోటీశ్వరులను చేస్తానని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇస్తానని,

ఉపాధి హామీ పథకం ద్వారా గొర్రెలకు షెడ్లు ఏర్పాటు చేస్తానని, ఎన్నో హామీలు ఇచ్చి, గొర్రెల పంపిణీ పథకం కింద డీడీలు తీసిన వారికి గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిన కేసీఆర్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బమ్మిడి శ్రీనివాస్, దొడ్డ గురవయ్య జాల రవి, దూదిమెట్ల వెంకట్, గుంటి మల్లయ్య జాల నాగేశ్వరరావు, పూజల శ్రీను బసన బోయిన వీరయ్య, జాల వెంకటేశ్వర్లు నూకల ఏడుకొండలు , జాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ కమిటీ అవగాహన సదస్సు

### -కమీషనర్ ఎస్ నిత్యానంద్

**గద్వాల జిల్లా/అయిజ మండలం/నవంబర్08/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోబూత్ లెవల్ కమిటీ అవగాహన సదస్సు నిర్వహించిన కమీషనర్ ఎస్ నిత్యానంద్. అయిజ పురపాలక సంఘం కార్యాలయంలోని సమావేశ మందిరంలో బూత్ లెవల్ కమిటీ మరియు ఓటర్ అవగాహన గురించి బుధవారం మునిసిపల్ కమీషనర్ ఎస్ నిత్యానంద్ మునిసిపాలిటీ పరిధిలోని బిఎల్ఓ లకు, వార్డు ఆఫీసర్లకు, మరియు ఆర్పీ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఎస్ నిత్యానంద్ మాట్లాడుతూ అయిజ మునిసిపాలిటీ పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్ దగ్గర బిఎల్ఓ వార్డు ఆఫీసర్,ఆర్పీ మరియు మునిసిపల్ సిబ్బంది కలిసి పోలింగ్ కేంద్రం పరిధిలోని నూతన ఓటర్లకు మరియు మొదటి సారి ఓటు వేసే వారికి ఎలా ఓటు హక్కును వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రం దగ్గర మరియు మీ పోలింగ్ కేంద్రం పరిధిలోని కళాశాల ల దగ్గర అవగాహన కల్పిస్తూ రంగోళి లాంటి కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే మీ పోలింగ్ కేంద్రం అరిదిలోని ప్రతి ఓటర్ కు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా నిరభ్యంతరంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు.

కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ రాజేష్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న,బిఎల్ఓ లు,వార్డు ఆఫీసర్లు, ఆర్పీ లు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఆర్జేసి కృష్ణ జన్మదిన వేడుకలు

### అతిథిగా హాజరైన మంత్రి పువ్వాడ..







**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్, బి.ఆర్.యస్. పార్టీ సీనియర్ నాయకులు, అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు బుధవారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై కృష్ణ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతనం ఆయన మాట్లాడుతూఐటి రంగంలో బెంగుళూరు తరువాత హైదరాబాదు రెండవ స్థానంలో నిలిచిందన్నారు. ఖమ్మం నగరాన్ని ఆస్థానానికి తీసుకువ చ్చేలా తాను కృషి చేస్తున్నానని తెలిపారు. నాణ్యమైన విద్యకు ఖమ్మం యస్.బి.ఐ.టి కళాశాల చక్కటి చిరునామాగా వివరించారు. రాష్ట్రంలో ఐటి రంగాన్ని దూసుకుపోయేలా కె.టి.ఆర్. నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తుంన్నారు.

దీని వల్లనే ఖమ్మంతో పాటు పలు నగరాలలో, పట్టణాలలో ఐటి హబ్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్. ఆధ్వర్యంలో పురపాలక శాఖా మంత్రి కె.టి.ఆర్. నాయకత్వంలో రాష్ట్ర మంత్రి స్థానిక ఎమ్.ఎల్.ఎ గా తాను ఖమ్మం నగరంలో దశాబ్ద కాలం క్రితం వరకు జరగని అభివృద్ధిని తాను ఎమ్.ఎల్.ఎ గా. మంత్రి గా భాద్యతలు స్వీకరించిన నాటి నుండి చేపించడం జరిగిందని తెలిపారు. అబ్దుల్ కలామ్ చెప్పిన విధంగా కలలు కనాలని కాని వాటిని సాధించేందుకు సరైన మార్గంలో ప్రయాణించాలన్నారు. అదే విధంగా దేశ భవిష్యత్తు కోసం శ్రీ అబివృద్ధిని చేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో 'ఖమ్మం నియోజక వర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే ఖమ్మాన్ని నేటి తరానికి చెందిన యువతకు మరిన్ని సౌకర్యాలు కల్పించేలా తయారు చేస్తానని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా" జి. రాజ్కుమార్, వైస్ ప్రిన్సిపల్డా" అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ వైరా అభ్యర్థిగాసంపత్ నాయక్ కిబీఫామ్ అందజేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్



**ఖమ్మం/వైరా నవంబర్ 8 (అక్షరంన్యూస్)**

జనసేన పార్టీ తరపున తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డిఆర్. సంపత్ నాయక్ కి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్నారు...

# మహిళల మిస్సింగ్ లో తెలంగాణ నెంబర్ వన్..

**-కెసిఆర్, ఈటల ఇద్దరు అబద్దాల కోరు**

**-ఉద్యోగాల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**-యువత ఉన్నత విద్య కోసం 5 లక్షలు ఇస్తాం**

**-ఎఐసిసి అధికార ప్రతినిధి డాలి శర్మ**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజూరాబాద్ /నవంబర్ 8 (అక్షరం న్యూస్):**
మహిళల మిస్సింగ్ లో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందని, అయినప్పటికి ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదని ఎఐసిసి అధికార ప్రతినిధి డాలి శర్మ అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని మోసం చేసిందని అన్నారు. రాష్ట్రం లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదేళ్ళు గడిచి నప్పటికి డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయ లేదని అన్నారు. కెసిఆర్ ఫ్యామిలీ అంటేనే స్కామిలి అని, రోజుకో కెసిఆర్ కుటుంబం చేసిన స్కాం లు బయటపడుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తం సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాం చేసిన కవితను నేటి వరకు ఎందుకు అరెస్టు చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు ఒక్కటేనని అందుకే కెసిఆర్ కుటుంబ సభ్యులను అరెస్టు చేయడం లేదని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి మధ్య రహస్య ఒప్పందం జరిగిందని, అందువల్లే కెసిఆర్, కవిత ఇండ్లపై సిబిఐ, ఈడి దాడులను జరపడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువకులు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని అన్నారు. నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి పేపర్ లీకేజ్, పోస్టుపోన్, క్యాన్సల్ చేస్తున్నారే తప్పా ఉద్యోగాలను భర్తీ చేయడం లేదని ఆరోపించారు. నోటిఫికేషన్లు వేయడంతో నిరుపేద కుటుంబాల యువకులు కోచింగ్ కోసం అప్పులు చేసి హైదరాబాద్ లాంటి నగరాల్లో డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెచ్చిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇటీవల ప్రవళిక అనే యువతి ఉద్యోగం రాలేదని ఆత్మహత్య చేసుకుంటే ప్రవర్తనను తప్పుబట్టే విధంగా సృష్టించడం దారుణమని అన్నారు. తెలంగాణ యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, యువత అధైర్య పడవద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.యువకుల ఉన్నత విద్య కోసం యువ వికాసం పథకం ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ లు ఇద్దరూ అబద్ధాలకోరులేనని అన్నారు. హామీలు ఇస్తున్నారే తప్పా అమలు చేయడం లేదని చెప్పారు. బిజెపి బీసి సిఎం చేస్తామని ప్రకటించారని, కాంగ్రెస్ పార్టీ ఇదివరకే రాజస్థాన్ సిఎం బిసి చేశామని తెలిపారు. బీసి సిఎం చేస్తానని చెప్పి బీసి రాష్ట్ర అధ్యక్షున్ని తొలగించి కిషన్ రెడ్డినీ నియమించారని అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు.

**హుజూరాబాద్ అభివృద్దే నా లక్ష్యం**
**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్**


హుజూరాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్ అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, హుజూరాబాద్ నియోజకవర్గం లోని యువకుల ఉన్నత విద్య, పోటీ పరీక్షల కోసం డిజిటల్ లైబ్రరీలు, స్టడీ సెంటర్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకులు నాగమధు యాదవ్, నాయకులు. పత్తి కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయపార్టీలు మారుతున్న అవకాశవాదులకు

# చీ..చీలతో గౌరవం

### రహస్యంగా సెటిల్మెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా ప్రజానీకం





**మంచిర్యాలబ్యూరో,నవంబరు8, (అక్షరం న్యూస్):**
అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలు రోజురోజుకు దగ్గర పడుతుండడంతో చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ వేడి కాస్తా చాల ఊపందుకుంది.ఆ క్రమంలో చూస్తే..ఎన్నికలు జరగడానికి దాదాపు మరో 22 రోజులు మాత్రమే గడువు ఉంది.దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరగడానికి రంగం సిద్ధమైనట్లు తెలుస్తుంది.ముఖ్యంగా చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ దఫా జరిగే ఎన్నికలు చాలా రసవత్తరంగా టెన్షన్ ల మధ్య వాడిగా వేడిగా జరగబోతున్నట్లు తెలుస్తుంది.ఆ నేపథ్యంలోనే ఒక రాజకీయ పార్టీలో ఉండి మరొక రాజకీయ పార్టీలో చేరుతున్న అవకాశవాదులు చెన్నూరు నియోజకవర్గంలో మాత్రమే ఎక్కువగా కనిపిస్తుందని చెప్పడంలో అసలు సందేహం లేదు. అయితే రాజకీయ పార్టీలో ఉండి ప్రెస్ మీట్ లు పెట్టి ఎన్నో మాటలు చెప్పి విలేకరులు అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానాలు చెప్పి పూటకో పార్టీ మారుతున్న అవకాశ వాదుల సంఖ్య ఎక్కువ కావడంతో సింగరేణి కోల్బెల్టు ప్రాంతాలైన రామకృష్ణాపూర్,మందమర్రి,మంచిర్యాల,, శ్రీరాంపూర్,చెన్నూరు ప్రాంతాల్లో కూడా ఆ వ్యక్తుల యొక్క ప్రవర్తన తీరుపై ముమ్మరంగా చర్చించుకుంటున్నారు.అవకాశం కోసం స్వార్థం కోసం మాత్రమే రాజకీయాలు చేస్తున్నారని కోట్ల రూపాయలు దండుకొని కేవలం పదవుల కోసం అమ్ముడుపోతున్నారని ప్రజలను మోసం చేస్తున్నారని చీ..చీ...అంటూ గౌరవంగా చర్చల పర్వం వేడిగానే కొనసాగిస్తున్నారు.రాజకీయ అనుభవంతో కొందరు రాజకీయ అనుభవం లేని వారు కొందరు స్వార్థం కోసం కొందరు పైసలకు అమ్ముడు పోయే వారు కొందరు ప్రజలను మోసం చేయడానికి మరికొందరు ఇంకొంతమంది ఎత్తుగడలకు పై ఎత్తుగడలు వేస్తూ ఎవరికి సమాచారం ఇవ్వకుండానే రహస్యంగా పరస్పరం చర్చించుకుని సెటిల్మెంట్ చేసుకుంటున్నట్లు ఇక్కడి ప్రాంతంలో చర్చలు చాలా ఘాటుగానే వినిపిస్తున్నాయి.ఆ విధంగా చేయడం మాత్రం సరికాదని కొన్ని సందర్భాలలో ఓటర్లు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు.ఏది ఏమైనా కూడా ఈ దఫా జరిగే ఎన్నికలలో ప్రజలకు మేలు చేసే గౌరవించే ఇంకా కష్టాలలో ఆదుకునే వారికి మాత్రమే ఓటరు మహాశయులు వాళ్ళ యొక్క ఓటు వేయబోతున్నట్లు తెలుస్తుంది.మరికొన్ని వార్తలతో అక్షరం దినపత్రికలో ఫ్లాష్ ఫ్లాష్ గా మళ్లీ వెనువెంటనే కలుద్దాం...

## కోలాహలంగా నామినేషన్ దాఖలు





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్8/అ క్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ వేలాది మంది పార్టీ అను చరులతో తరలివచ్చి బుధవారం నామినే షన్ దాఖలు చేశారు నామినేషన్ పత్రాల ను రిటర్నింగ్ అధికారి ప్రభాకర్ కు అందజే శారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ని యోజకవర్గ వివిధ మండలాల నుండి వ చ్చిన వేలాది మందిపార్టీ కార్యకర్తలు నా యకులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ ని ర్వహించారు అంబేద్కర్ చౌరస్తాలో అంబే ద్కర్ విగ్రహానికి పూల మాల వేసి తన ర్యా లీని కొనసాగించారు ర్యాలీ పట్టణంలోని ప్ర ధాన రహదారి గుండా విచిత్ర విభిన్న వేశ దారుల నృత్యాలతో డోలు కళాకారుల వై ద్యాలతో ఆటపాటల మధ్య పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ స్థానిక కోర్టు వరకు కొనసాగింది ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు రిటర్నింగ్ కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు ఆంక్షలు ఉండడం తో అక్కడి నుండి కాలినడకన కార్యాల యానికి చేరుకొని4గురుపార్టీ నాయకులతో కలిసి లోనికి వెళ్లారు నామినేషన్ల ప్రక్రియ ముగించుకుని బయటకు వచ్చిన అనం తరం మీడియాతో మాట్లాడుతూ నామినే షన్ కార్యక్రమానికి హాజరైన కార్యకర్తల జ న ప్రవాహాన్ని బట్టి చూస్తే ఈనెల 30న జరి గే ఎన్నికల్లో స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే సురేం దర్ డిపాజిట్లు గల్లంతవడం ఖాయమన్నా రు. తానుఎమ్మెల్యేగా గెలిచాక కేవలంఒక్క రూపాయి వేతనంతో పనిచేసి మిగతా వేత నాన్ని నియోజకవర్గ అభివృద్ధికి పేద ప్రజల సౌకర్యార్థం ఖర్చుపెడతానని మరోసారి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని ఆయన తెలిపారుని యోజకవర్గ ప్రజలు చేయి గుర్తుపై ఓటేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను అత్య ధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్న లక్ష్మణ్, షేక్ గయాజుద్దీన్,సయ్యద్ఆరిఫ్, లింగాగౌడ్, కురుమ సాయిబాబా నియోజకవర్గంలోని ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు.

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

### గోడపత్రాల ఆవిష్కరణ

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 08(అక్షరం న్యూస్)**
ఉమ్మడి మండలాల గోడపత్రల ఆవిష్కరణకు మిడతపెల్లి యాకయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పోలేపాక ప్రవీణ్ మాదిగ ఎంఆర్ పియస్ జిల్లా కో- కన్వీనర్ ములుగు జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ల పీరయ్య మాదిగ ముఖ్య అతిధులుగా విచ్చేసి గోడపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ వర్గీకరణ సమస్యను పరిష్కరించాలంటూ గత పాలకులు మాదిగలను మోసం చేశారని హైదరాబాదులో జరగబోయే మాదిగల మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు గౌరవ శ్రీ దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ముఖ్యఅతిథిగా హాజరై మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు పరిష్కారం చూపాలని గౌరవ శ్రీ ప్రధానమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాము
ఈ కార్యక్రమంలో గంగారం మండలం ఇన్చార్జి తీగల ప్రేమ్ సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు బాల్య శంకర్ మాదిగఇదురి సైదులు మాదిగ,అబ్బూరి వినోద్ రెడ్డి విహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చల్లగొల్ల వెంకన్న జిల్లా అధ్యక్షుడు, ములుగురి కుమార్, గుర్రం ప్రభాకర్, బుడిగ శ్రీరాములు, మెట్టుపెల్లి ఈశ్వరయ్య, సంతోష, గంగారం మండలఅధ్యక్షుడుదార చిరంజీవి మెంతిని యాకయ్య జాషువా లాలయ్య చింటూ మాదిగ మహిళా సమైక్య తీగల సృజన మాదిగ మిడతపెల్లి నాగలక్ష్మి మాదిగ బాల్య స్వరూప మాదిగ గ్రామంలో పెద్ద మనుషులు యువకులు యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును నిర్బయంగా స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

### ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించిన చుంచుపల్లి సి.ఐ ఎ. పెద్దన్న కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /చుంచుపల్లి/ నవంబర్.08/అక్షరం న్యూస్**
ఓటు హక్కును నిర్బయంగా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని చుంచుపల్లి సి.ఐ ఎ. పెద్దన్న కుమార్ పిలుపునిచ్చారు.కమ్యూనిటి పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ .వీనిత్.జి ఆదేశాల మేరకు, కొత్తగూడెం డి.ఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచనలమేరకు బుధవారం చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండాలో చుంచుపల్లి సి.ఐ ఎ. పెద్దన్న కుమార్ ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు చేయకుండా ఉండుట, ఓటు హక్కును నిర్బయంగా స్వేచ్ఛగా వినియోగించు కొనుట, ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ఎస్.ఐ జి. ప్రవీణ్ కుమార్ మరియు చుంచుపల్లి పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు మరియు యువత పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో మాక్ పోలింగ్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 8/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం మాక్ పో లింగ్ నిర్వహించారు కళాశాలలో ఇంటర్మీ డియట్ చదువుతున్న విద్యార్థులకు ఎన్ని కల ముందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయ డం ద్వారా అవగాహన కలిగి వారి యొక్క ఓటుని ఉపయోగించుకునేటువంటి బాధ్య త వారిలో ఏర్పడాలనే ఉద్దేశంతో ఎలక్ట్రా నిక్ ఓటింగ్ మిషన్ ద్వారా విద్యార్థులకు ఓ టు వేసే విధానాన్ని వివరించారు ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయిం చేది కేవలం ఓటు మాత్రమేనని ప్రతి పౌరు డు విధిగా తమ ఓటు హక్కును వినియో గించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉం టుందని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగరాజు అంజి లప్ప స్రవంతి లక్ష్మీనరసయ్య జనార్ధన్ మ ధుసూదన్ తదితరులు కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## నామినేషన్ దాఖాలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్

### వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో,హుజురాబాద్/ నవంబర్ 08 (అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బుధవారం నామినేషన్ దాఖాలు చేశారు. ముందుగా మండలం లోని సింగాపురం గ్రామంలో తన స్వగృహంలో తల్లి దండ్రుల దీవెనలు తీసుకున్నారు. అనంతరం ఇంటి నుండి బయలుదేరి వచ్చి సింగాపూర్ లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుచరులతో కలిసి కెసి క్యాంపులోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్దకు వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. అంనతం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హుజూరాబాద్ మార్పు కోసం ఎన్నికల బరిలో ఉన్నానని, రాష్ట్రంలో, హుజూరాబాద్ లో అరాచకాలు, దౌర్జన్యాలను అరికట్టేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరానని పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతులు, విద్యార్థుల సంక్షేమం కోసం నా వంతుగా కృషి చేసి వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలి, హుజూరాబాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలని గట్టి సంకల్పం తోనే ఎన్నికల్లో పోటీలో ఉంటున్నాయని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు అశీర్వదించి గెలించాలని కోరారు. మీ గుండెల్లో నిలిచేపోయే విధంగా హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు. ఈ కార్యంక్రమం లో సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, తుమ్మెటి నమ్మిరెడ్డి, సొల్లు బాబు, కొల్లూరి కిరణ్, పుష్పలత, ఆలేటి సుశీల, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 8/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణంలో బుధ వారం బీఆర్ఎస్ మండల నాయకులు ఇం టింటికీ తిరిగిఎన్నికల ప్రచారాన్నినిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత ఎమ్మె ల్యేలు ఎవరు చేయని అభివృద్ధినీ ప్రస్తుత ఎమ్మెల్యే సురేందర్ చేశాడని తెలిపారు. ని యోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగా లంటే స్థానికుడైన ఎమ్మెల్యే సురేందర్ ను అత్యధిక మెజారిటీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతిఇంటికి వె ళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అ భివృద్ధి పథకాలను బీఆర్ఎస్ పార్టీ మేని ఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రజల నుండి తమ ప్రచారానికి సానుకూల స్పం దన లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమ ని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్లు నీలకంఠం, సాయిలు, బి ఆర్ ఎస్ నాయకులు నునుగొండ శ్రీనివాస్, తిరుప తి, పోచయ్య, కిషన్, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు..

## భద్రాచలంలో వివిధ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ,

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 8/ అక్షరం న్యూస్ :**
బిఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ భద్రాచలంలో వివిధ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణం మద్దతు తెలిపిన ఇండస్ట్రీ యూనియన్ సభ్యులు.. నారాయణ రావు అధ్యక్షతన ఇండస్ట్రీ యూనియన్ సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఇండస్ట్రీ ఏరియా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్ .. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెల్లం వెంకట్రావు గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు.పట్టణం లో డా. సుబ్బరాజు ని, డా. శ్రీదర్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, భద్రాచలం అభ్యర్థి తెల్లం వెంకట్రావు బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని వారిని కోరారు.భద్రాచలం పట్టణంలో ప్రముఖ వ్యాపారి రేపాక రాంబాబు గారి నివాసంలో వివిధ వ్యాపార వర్గాల సభ్యులను కలసి భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరిన ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా వ్యాపార వర్గాలను వారు మద్దతు కోరారు.భద్రాచలం టౌన్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ బంధు వెంకటేశ్వరరావుఅధ్యక్షతన జరిగిన సమావేశంలో సమావేశంలో పాల్గొని, బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరిన ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకటరావు విజయంతో భద్రాచలం నియోజవర్గ అభివృద్ధి, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సభ్యుల చిరుకాల ఆకాంక్ష అసోసియేషన్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాలుపంచుకున్నారు.



## కాంగ్రెస్‌లో టికెట్ల

# కల్లోలం..

బాన్సువాడ/పెద్దకొడప్‌గల్, నవంబర్ 8:
అసెంబ్లీ ఎన్నికల వేళ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కల్లోలం చెలరేగుతున్నది. బాన్సువాడ, జుక్కల్ టికెట్ల కేటాయింపు వ్యవహారం.. ఆశావహుల ఆత్మహత్యాయత్నానికి దారితీసింది. వివరాల్లోకి వెళ్తే.. బాన్సువాడ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాసుల బాలరాజు ఎన్నో ఏండ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారు. అయితే.. అధిష్ఠానం ఆయనకు టికెట్ ఇవ్వకుండా.. ఇటీవలే బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎల్లారెడ్డికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డికి ఇచ్చింది. ఈ మేరకు అధిష్ఠానం తీరును నిరసిస్తూ.. బుధవారం బాన్సువాడలోని తన నివాసంలో బాలరాజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కాసుల.. పదేండ్లుగా కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి పోరాటాలు చేసిన తనను కాదని.. ఎక్కడి నుంచో వచ్చిన ఏనుగు రవీందర్‌రెడ్డికి టికెట్ కేటాయించడంపై కన్నీరుపెట్టుకున్నారు. ఇంతలో.. ఇంట్లోకి వెళ్లి కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని తట్టుకోలేక పురుగుల మందు తాగారు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు, అనుచరులు ఆయనను బాన్సువాడ ఏరియా దవాఖానకు తరలించారు.

విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం భాస్కర్‌రెడ్డి హుటాహుటిన దవాఖానకు చేరుకొని కాసులను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాలరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచన మేరకు కాసులను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మరోవైపు.. జుక్కల్ కాంగ్రెస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు చెలరేగాయి. మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకుడు సౌదాగర్ గంగారాంకు కాకుండా కాంగ్రెస్ అధిష్ఠానం లక్ష్మీకాంతరావుకు టికెట్ ఇచ్చింది. మనస్తాపానికి గురైన గంగారాం.. కార్యకర్తల కోరిక మేరకు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని ప్రకటించారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని తన నివాసంలో నియోజకవర్గ కార్యకర్తలతో గంగారాం సమావేశమయ్యారు. స్వతంత్రంగా, కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్లు వేస్తానని చెప్పారు. కాంగ్రెస్ తరఫున ఎందుకంటే లక్ష్మీకాంతారావు ఎస్సీ కాదు బీసీ అని పేర్కొన్నారు.

# గంగుల ఎన్నికపై పిటిషన్ డిస్మిస్

### ఆధారాలు చూపలేదన్న హైకోర్టు



హైదరాబాద్ నవంబర్ 7 (అక్షరం న్యూస్):
బీఆర్ఎస్ తరఫున కరీంనగర్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. గంగుల ఎన్నిక చెల్లదని పేర్కొంటూ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. పిటిషనర్ పొన్నం చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపలేదని కోర్టు పేర్కొంది. 2018లో రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ నుంచి బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన గంగుల కమలాకర్ పరిమితికి మించి ఎన్నికల ఖర్చు చేశారనే అభియోగాలతో పొన్నం ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ పూర్తిచేసిన న్యాయమూర్తి జస్టిస్ చిల్లకూర్ సుమలత బుధవారం తీర్పు వెల్లడించారు. గంగులపై చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలను పొన్నం చూపలేదని, కాబట్టి పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నామని తీర్పులో పేర్కొన్నారు. ఇదిలాఉండగా, గంగుల ఎన్నికను సవాలు చేస్తూ బీజేపీ ఎంపీ బండి సంజయ్ దాఖలు చేసిన మరో ఎన్నికల పిటిషన్‌పై హైకోర్టు గురువారం విచారణ జరుపనుంది.

## ఒక్కరోజే 76 మంది.. నామినేషన్లు

**86 సెట్ల నామినేషన్లు**
**గ్రేటర్‌లో నామినేషన్ వేసిన మంత్రి మల్లారెడ్డి, విప్ గాంధీ, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత**
**రేపటితో ముగియనున్న నామినేషన్ల గడువు**
**నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే దానం**
**భారీగా హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు**

ఖైరతాబాద్, నవంబర్ 8 : తొమ్మిదిన్నరేండ్లుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవాలని ప్రజలు డిసైడ్ అయ్యారని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు తొలుత ఖైరతాబాద్ బడా గణేశ్ చౌరస్తా నుంచి అశేష బీఆర్ఎస్ శ్రేణుల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ ఎంఎస్.ప్రభాకర్‌రావుతో కలిసి ప్రారంభించారు. స్థానిక మహంకాళి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దానం ఖైరతాబాద్ రైల్వే గేటు మీదుగా జీహెచ్ఎంసీకి వెళ్లారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌న నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మూడోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవడం ద్వారా సంక్షేమ పథకాలు కొనసాగించుకోవాలని, ప్రతిపక్ష పార్టీలకు అవకాశమే లేకుండా సీఎంగా కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ, వెంకటేశ్వరకాలనీ, హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్లు వనం సంగీత యాదవ్, మన్నె కవిత, మహాలక్ష్మీ రామన్‌గౌడ్, వెల్దండ వెంకటేశ్, హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మహేశ్ యాదవ్, కృష్ణ యాదవ్, ఖైరతాబాద్, సోమాజిగూడ డివిజన్ల అధ్యక్షులు అరుణ్‌కుమార్, ఎస్‌కె అహ్మద్, ప్రధాన కార్యదర్శి పి.నాగారజు, మహేశ్ యాదవ్, మహేందర్ బాబు, ప్రవీణ్ కుమార్, బీసీ సెల్ నాయకులు ఆనంద్ గౌడ్, రజినీ, గయాసుద్దీన్, తాండ్ర మేఘన తదితరులు పాల్గొన్నారు.



# ఊరూరా విద్యుత్ కాంతులు

కొత్త సబ్ స్టేషన్లతో కరెంటు కోతలకు చెక్
రూ.వేల కోట్లతో నిర్మల్ సమగ్రాభివృద్ధి
హ్యాట్రిక్ దిశగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

వ్యవసాయానికి పెట్టింది పేరైన నిర్మల్ ప్రాంతంలో ఉమ్మడి రాష్ట్రంలో బోర్లే జీవనాధారం. పక్కనే గోదావరి, స్వర్ణ, గడ్డెన్న-వాగులున్నా.. సాగునీరు అందని దుస్థితి. బీఆర్ఎస్ పాలనలో, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సారథ్యంలో నిర్మల్ ప్రగతి పథంలో పయనిస్తున్నది. సాగునీటి ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతుండగా.. ఇప్పటికే మిషన్ కాకతీయ ఫలితాలు అందుతున్నాయి. కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణంతో కరెంటు కోతలకు చెక్ పడింది.

1952 సంవత్సరం నుంచి నిర్మల్ నియోజకవర్గ రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఇప్పటివరకు 16 సార్లు ఎన్నికలు జరిగాయి. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ప్రభుత్వం నూతన జిల్లాలు ఏర్పాటు చేయడంతో నిర్మల్ నియోజకవర్గం జిల్లా కేంద్రమయ్యింది. నర్సాపూర్(జి), నిర్మల్ అర్బన్, సోన్, కొత్త మండలాలు ఏర్పడ్డాయి. ఇటీవల పొన్కల్, బీరవెల్లిలను నూతన మండలాల జాబితాలో చేర్చారు.

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కూచాడి శ్రీహరిరావుపై బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేసిన అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిచారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి రాష్ట్ర గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2018లో బీఆర్ఎస్ నుంచి రెండో సారి విజయం సాధించారు. నిర్మల్ పట్టణం, నియోజకవర్గం, నిర్మల్ జిల్లాను అంచెలంచెలుగా అభివృద్ధి చేశారు. పట్టణంలో సభలు, సమావేశాల నిర్వహణ కోసం రెండు వేల మంది ప్రజలు కూర్చునేందుకు వీలుగా రూ.5 కోట్లతో బీఆర్ అంబేద్కర్ భవనాన్ని నిర్మించారు. రూ. కోటితో మత్స్య శాఖ భవనం, రూ.5 కోట్లతో ముస్లింలకు చించోలిలో ఈద్గా ప్రార్థన మందిరం, ఆర్అండ్‌బీ ద్వారా రూ. 194 కోట్లతో 313 కిలో మీటర్ల మేర రహదారులు, రూ.94 కోట్లతో 25 వంతెనలు నిర్మించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 13 పనులకు రూ.1,062.29 కోట్లు ఖర్చు చేశారు. సోన్ మండలంలోని బొప్పారంలో రూ.1,160 కోట్లతో 400 కేవీ సబ్‌స్టేషన్, రూ.1,182.15 కోట్లతో 16 సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ ద్వారా రూ. 105 కోట్లతో 628 ఆలయాల అభివృద్ధి, రూ.17.65 కోట్లతో 4044 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. 73 మహిళా సంఘాలకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏ ర్పాటు చేయించారు. రూ.10



కోట్లతో ఫుట్‌పాత్‌ల నిర్మా ణం, రూ. 46 లక్షలతో 150 అడుగుల జాతీయ జెండాను ఏర్పా టు చేశారు. రూ.5.18 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి పట్టణాన్ని వి ద్యుత్ వెలుగులతో నింపారు.

రూ.68.17 కోట్ల రైతుబంధు
2022-23 సంవత్సరానికి 60,809 మంది రైతులకు రూ.68.17 కోట్ల రైతుబంధు సాయం అందించారు. రూ. 300 కోట్లతో ఆయిల్ పామ్ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. రూ.714 కోట్లతో ఏర్పాటు చేసిన లక్ష్మీనరసింహస్వామి ఎత్తిపోతలతో 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. రూ.396 కోట్లతో నిర్మల్ పట్టణ సమగ్రాభివృద్ధి పనులు, రూ.166 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం కొనసాగుతున్నది.


# కాంగ్రెస్‌తో మతకల్లోలమే

**వందలాదిమందిని పొట్టనపెట్టుకున్న కాంగ్రెస్**
**సీఎం కేసీఆర్‌తోనే హైదరాబాద్ ప్రశాంతం**
**కాంగ్రెస్ గెలుసుడు వద్దు.. మతమంటలు వద్దు**
**ఆ పార్టీ వస్తే అంతటా పేకాట క్లబ్బులొస్తయ్**
**మల్కాజిగిరిలో మంచికి, రౌడీయిజానికి పోటీ**
**మైనంపల్లిలా నేను దిగజారి మాట్లాడలేను**
**మైనంపల్లి డబ్బు మైనాన్ని ఓట్లతో కరిగించాలి**
**మర్రి రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డిని గెలిపించండి**
**బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశంలో మంత్రి హరీశ్**

హైదరాబాద్ నవంబర్ 7 (అక్షరం న్యూస్):

మల్కాజిగిరిలో మంచితనానికి, రౌడీయిజానికి మధ్య పోటీ జరుగుతున్నదని మంత్రి హరీశ్‌రావు అన్నారు. డబ్బు చూసుకుని ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్న మైనంపల్లి పైసల మైనాన్ని మల్కాజిగిరి ప్రజలు ఓట్లతో కరిగించాలని పిలుపునిచ్చారు. మతకలహాలతో వందలాది మందిని పొట్టన పెట్టుకున్న కాంగ్రెస్‌కు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని కోరారు. మల్కాజిగిరిలో మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్‌లో బండారి లక్ష్మణ్‌రెడ్డిని గెలిపించాలని.. తాను అండగా ఉండి నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తానని హామీచ్చారు. బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి, ఉప్పల్‌లో వేర్వేరుగా జరిగిన సమావేశాల్లో హరీశ్‌రావు మాట్లాడారు. 'ఇవాళ ఇంటింటికి మంచినీరు కేసీఆర్ ఇవ్వగా.. కాంగ్రెసోళ్లకు ఓటు వేసుడెందుకు? రిస్కుల పడుడు ఎందుకు? అక్కాచెల్లెళ్ల పెండ్లి కోసం లక్ష రూపాయలు కేసీఆర్ ఇవ్వగా ఈ బీజేపోళ్లకు, కాంగ్రెసోళ్లకు ఓటు వేసుడెందుకు? రిస్కుల పడుడు ఎందుకు? ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్లు లేకుండా హైదరాబాద్‌లో కనురెప్ప కొట్టినంత సేపు కూడా కరెంట్ పోకుండా కేసీఆర్ కరెంట్ ఇవ్వగా.. కాంగ్రెసోళ్లకు ఓటు వేసుడెందుకు? రిస్కుల పడుడు ఎందుకు? మనం ఆగమైతే అభివృద్ధి ఉండదు. ఇంత మంచిగా ఉన్న హైదరాబాద్‌ను వారి చేతుల్లో పెడితే దయ్యా లపాలు చేసినవాళ్లమవుతాం. మన భవిష్యత్తు బాగుండాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి' అని అన్నారు.

మైనంపల్లిలా దిగజారి మాట్లాడలేను
గతంలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో మైనంపల్లి హన్మంతరావును ప్రస్తుత మంత్రి మల్లారెడ్డి ఓడించారని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మర్రి రాజశేఖర్‌రెడ్డి చేతుల్లో మైనంపల్లి ఓడిపోతున్నారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. 'మైనంపల్లిలా నేను దిగజారి మాట్లాడలేను. కొన్ని విలువలతో రాజకీయాల్లో ఉన్నాం. గౌరవంగా ఉంటాం. దిగజారి మాట్లాడుతున్న మైనంపల్లికి విజ్ఞులైన మల్కాజిగిరి ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలి' అని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజల కష్టాలన్నీ తీరాయని



తెలిపారు. 'నేడు తాగునీటి కష్టాలు లేవు. కరెంట్ బాధలు లేవు. కర్ఫ్యూ లేదు. అనేక దేశాల నుంచి వచ్చిన వారంతా హైదరాబాద్‌ను మెచ్చుకుంటున్నారు'

అని చెప్పారు. 'కాంగ్రెస్ హయాంలో ఎండకాలం వస్తే ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్ల లొల్లి ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. కేసీఆర్ పాలనలోనే ఇది సాధ్యమైంది. పక్కనున్న కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో తాగడానికి నీళ్లు లేక ప్రజలు అల్లాడుతున్నారు. బెంగళూరు నగరంలో కరెంట్ కోతలు వెంటాడుతున్నాయి' అని వివరించారు. ఐటీలో కేటీఆర్ కృషితో 6 లక్షల ఉద్యోగాలు సృష్టించామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నేతలకు సీఎం కుర్చీలాటలతోనే సరిపోతుందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉండాలంటే కారుకు ఓటెయ్యాలని కోరారు. కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లో అత్యాచారాలు, కిడ్నాప్‌లు అత్యధికంగా ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో మాత్రమే ఆడబిడ్డల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని అన్నారు.

కాంగ్రెస్ వస్తే పేకాట క్లబ్బులు
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేకాట క్లబ్బులు వస్తాయని, అందుకే కాంగ్రెస్ వద్దు, పేకాట క్లబ్బులు వద్దని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తూ.. గల్లీలో తిట్టడం హాస్యాస్పదంగా ఉన్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఎండమావులను నమ్మినట్టేనని అన్నారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరికి మచ్చలేని రాజ న్న ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చిందని..అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని చెప్పారు. ఈ సమావేశాల్లో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో కాంగ్రెస్‌కు బిగ్‌షాక్

**బీఆర్ఎస్‌లోకి మహిళా జిల్లా అధ్యక్షురాలు**
**సీతక నామినేషన్ రోజే మారిన ధనలక్ష్మి**
**బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన పోచంపల్లి**

మంగపేట, నవంబర్ 8: ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి బుధవారం కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక నామినేషన్ దాఖలు చేసిన రోజే ఆమె పార్టీ మారడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది రోజులుగా కాంగ్రెస్ నాయకులు ఒకొకరుగా పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతుండటంతో ములుగు నాయకత్వానికి కంటిమీద కునుకు లేకుండా పోయింది. ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు, రోడ్లు, భవనాల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ సమక్షంలో కొమరం ధనలక్ష్మి బీఆర్ఎస్‌లో చేరగా.. ములుగు ఎన్నికల ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోచంపల్లి మాట్లాడుతూ.. 60 ఏండ్ల సుదీర్ఘ పరిపాలనలో కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. అన్ని వర్గాల సంక్షేమ పాలన కేవలం ఒక్క సీఎం కేసీఆర్‌కే సాధ్యమని పేర్కొన్నారు. ధనలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఅర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితురాలినై బీఆర్ఎస్‌లో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేశ్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు వలీబాబా, పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు కాకులమర్రి ప్రదీప్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# నేనూ సీఎం అభ్యర్థినే!

**కాంగ్రెస్ నేత మధుయాష్కీ**
**ఇండియాటుడే చర్చలో వెల్లడి**
**కాంగ్రెస్‌లో ఇప్పటికే అరడజను మంది ముఖ్యమంత్రి అభ్యర్థులు**

హైదరాబాద్ నవంబర్ 7 (అక్షరం న్యూస్):
తెలంగాణ కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థుల జాబితా రోజురోజుకు పెరిగిపోతున్నది. ఇప్పటికే తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి పదవిని ఆశించే నాయకులు అర డజను మందికిపైగా ఉండగా, తాజాగా ఆ జాబితాలో మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ కూడా చేరారు. ఆదివారం ఇండియా టుడే నిర్వహించిన రౌండ్ టేబుల్ డిబేట్‌లో తాను కూడా సీఎం అభ్యర్థినేనని ఆయన ప్రకటించుకున్నారు. 'కాంగ్రెస్ పార్టీలో చాలా మంది సీఎం అభ్యర్థులు ఉన్నారు..ఇంతకీ మీ సీఎం అభ్యర్థి ఎవరు?' అని డిబేట్ నిర్వాహకురాలు ప్రశ్నించగా.. 'నేనేందుకు కాదు' (వై నాట్ మీ) అని ఆమెను ఎదురు ప్రశ్నించారు. తాను కూడా సీఎం రేస్‌లో ఉన్నట్టు చెప్పకనే చెప్పారు. ఇప్పటికే తెలంగాణ నుంచి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, సీతక్క, సీనియర్ నేతలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కుందూరు జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జగ్గారెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తదితరులు తామకు తామే సీఎం అభ్యర్థులుగా భావిస్తున్నారు.



## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ లో భారీ చేలుకలు



మహబూబాబాద్/కేసముద్రం/ నవంబర్ 8/అక్షరం న్యూస్:-తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ చేసిన అభివృద్ధికి,ఎన్నికల మేనిఫెస్టో లోని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు ఇతర పార్టీల నాయకులు బుధవారం నాడు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజ్ రవిచంద్ర, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వారికి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కెసిఆర్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై ఇనుగుర్తి మండలానికి చెందిన 150 మంది బిఆర్ఎస్ లో చేరారని తెలిపారు. మానుకోటలో జరిగిన అభివృద్ధిని చూసిన ప్రజలు తనపై ఎంతో విశ్వాసంతో ఉన్నారని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో తనని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## వేములవాడ బీజేపీ టికెట్ పై అధిష్టానం మరోసారి పునరాలోచించాలి...!



బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 08 (అక్షరం న్యూస్):

హైదరాబాదులోని పార్టీ కార్యాలయం వద్ద నాయకులు కార్యకర్తలతో కలిసి జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ మీడియాతో మాట్లాడుతు.క్షేత్రస్థాయిలో బిజెపి నాయకులు కార్యకర్తలకు అనువైన నిర్ణయం తీసుకోవాలని రామకృష్ణ కోరారు. మెజారిటీ నాయకులు కార్యకర్తలు అభిప్రాయం ప్రకారం విద్యాసాగర్ రావు తనయుడు చెన్నమనేని వికాస్ రావు కి టికెట్ ఇవ్వాలని అన్నారు.నియోజకవర్గంలో ఏమాత్రం పట్టులేని, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొననీ వారికి టికెట్ ఇస్తే ఎలా పనిచేస్తారని ఆయన ప్రశ్నించారు.టికెట్ పై అధిష్టానం మరోసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని రామకృష్ణ కోరారు.

## నాగర్ కర్నూల్ జిల్లా లో 6వ రోజు 18 నామినేషన్లు

**జిల్లా ఎన్నికల అధికారి. పి ఉదయ్ కుమార్**



నాగర్ కర్నూల్ నవంబర్ 8 (అక్షరం న్యూస్)

నాగర్ కర్నూల్ జిల్లాలో 6వ రోజున మొత్తం 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి పి ఉదయ్ కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నామినేషన్ 6వ రోజున ఆయా నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు సమర్పించారు అని తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా కొల్లాపూర్ నుండి (4) అచ్చంపేట నుండి( 5) మంది నామినేషన్లు దాఖలు చేశారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి జాడి స్వామీ బీఆర్ఎస్ పార్టీ నుంచి మర్రి జనార్ధన్ రెడ్డి (2) సెట్ల నామినేషన్లు వేయగా ఆయన సతీమణి మర్రి జమున బి. ఆర్.ఎస్. తరపున ఒక సెట్ నామినేషన్ వేశారు. భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమ్మైక్యత కేంద్రం మార్క్సిస్ట్ లెనినిస్ట్ పార్టీ నుంచి కడుకుంట్ల జానకి రాంరెడ్డి, ఇండియన్ కాంగ్రెస్ పార్టీ నుంచి కూచకుళ్ల రాజేష్ రెడ్డి తరుపున కూచకుళ్ల దామోదర్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ వేశారు. భారత సంయుక్త రాష్ట్రాల కమ్యునిస్ట్ పార్టీ నుండి మిద్దె రాములు, స్వతంత్ర అభ్యర్తులుగా మూడవత్ బాలరాజు, చీమర్ల రాజేశ్వర్ రెడ్డి, నరిగే నరేందర్ లు నామినేషన్ వేశారు.అచ్చంపేట నుండి దేవాని సత్యనారాయణ అలియాస్ దెవాని సతీష్ మాదిగ బి.జే.పి నుండి నామినేషన్ వేశారు. యం. నాగార్జున్ బహుజన సమాజ్ వాది పార్టీ తరపున రెండు సెట్ల నామినేషన్ వేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున చిక్కుడు వంశీ కృష్ణ, భారస నుండి గువ్వల బాలరాజు రెండు సెట్ల నామినేషన్లు వేశా రు. ధర్మ సమాజ్ పార్టీ తరపున చింత సాయిబాబు నామినేషన్ వేసినట్లు తెలిపారు. కొల్లాపూర్ నుండి (5) మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అందులో ఆదిసంధ్య రాణీ ధర్మ సమాజ్ పార్టీ, గగనం శేఖరయ్యా బి.ఎస్.పి , స్వతంత్ర అభ్యర్తులుగా కర్నె శిరీష, కాటగౌని తిరుపతమ్మ నామినేషన్లు వేసినట్లు తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



జనగామ /పాలకుర్తి /నవంబర్ 08 / అక్షరం న్యూస్ / మండల కేంద్రంలోని టెంపుల్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత తండ్రి గారైన కీర్తిశేషులు వెంకట్రావు జన్మదిన సందర్భంగా బుధవారం పాఠశాల విద్యార్థులకు పౌష్టికార అతిధి భోజనం వడ్డించారు. వారి కుమారుడు రాజేష్,శిరీష ల సహకారంతో 5 వేల రూపాయల విలువైన నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్లు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల నోడల్ అధికారి పోతుగంటి నరసయ్య మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు మేలు కలుగుతుందని భావితరాలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమం లో పాలకుర్తి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాయం.శోభరాణి ఎంఆర్సి సిబ్బంది రమేష్,అరుణ,కిషన్, సురేష్ మల్లేష్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పారిజాత యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 8 (అక్షరం న్యూస్) హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ బుధవారం నియోజకవర్గం కేంద్రంలో నామినేషన్ దాఖలు చేసారు. ఈ కార్యక్రమానికి భీమదేవరపల్లి మండల నుండి యువజన నాయకులు భారీగా తరలివెళ్లారు. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గజ్జెల సురేష్ ఆధ్వర్యంలో ములుకనూర్ నుండి నియోజకవర్గానికి పెద్ద ఎత్తున యువకులు బైకులపై ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పై ప్రజలు భరోసాతో ఉన్నారని, రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో సిపిఐ మద్దతు, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి కలయిక తో పొన్నం భారీ మెజారిటీతో గెలవ బోతున్నారని ధీమా వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్ల రాహుల్, రోడ్డ అజయ్, తాళ్లపెల్లి పవన్, భోగం పూర్ణచందర్, మ్యాదరి సదానందం, మ్యాడ అయిలయ్య, అలీ, అజీఫ్, కాశీం తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సురేష్



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 8 (అక్షరం న్యూస్) యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన చిదురాల సురేష్ ని నియమించినట్లు యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శులు, తెలంగాణ ఇన్చార్జులు సురభి ద్వివేది, ఖలీద్, రమేష్ బాబు, మహమ్మద్ ఇల్తాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం చిదురాల సురేష్ మాట్లాడుతూ యువత పట్ల రాజీలేని సమస్యలపై పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నుండి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పదోన్నతి కల్పించిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు



నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/నవంబర్ 8(అక్షరం న్యూస్)

మండల కేంద్రానికి చెందిన నాయకులు మరియు మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు తెలకపల్లి మండలానికి చెందిన కొంతమంది సింగల్ విండో డైరెక్టర్లు బుధవారం ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సింగిల్ విండో డైరెక్టర్ వి రాజ మహేందర్ రెడ్డి తెలిపారు.అదేవిధంగా తెల్కపల్లి మండలం రాంరెడ్డిపల్లి గ్రామ వార్డు సభ్యులు బోడ రాములు, మరియు గ్రామస్తులు బోడ బంగారయ్య, చింత కృష్ణయ్య, చీర్ల లక్ష్మయ్య మరియు గ్రామ యువకులు అనిల్, మహేష్, సురేష్, శ్రీకాంత్, భానుప్రకాష్, జయ సూర్య కూచుకుల్ల దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్ రాజు గౌడ్ సుందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి నారాయణ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పర్వత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య , మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మామిడాల మధుసూదన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, శివారెడ్డి, రాజమహేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చెన్రాయుడు, సందీప్ రెడ్డి,రఘుమోహన్ రెడ్డి నిరంజన్, బాలస్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




హన్మకొండ బ్యూరో/నవంబర్ 08 (అక్షరం న్యూస్) సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సైబర్ వారియర్స్‌కు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై సైబర్ వారియర్స్ తీసుకుంటున్న చర్యలతోపాటు, ప్రస్తుత పెండిరగ్‌లో వున్న సైబర్ కేసుల్లోని నిందితులను పట్టుకోవడంలో అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులు , సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న కొద్ది అదే స్థాయిలో సైబర్ నేరగాళ్ళ కొత్త మార్గాల్లో సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల సోమ్మును దోచేస్తున్నారు. ఈ నేరాలను నియంత్రించాలంటే ముందుగా సైబర్ నేరాలు జరిగే తీరుతెన్నులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి వుంటుందని. అలాగే సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయిన బాధితులు తక్షణమే టోల్ ఫ్రీ నంబర్ 1930కి సమాచారం అందించే విధంగా ప్రజలకు ఈ ఉచిత టోల్‌నంబర్ పై అవగాహన కల్పించాలని. ముఖ్యంగా సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగివుండటం అవసరమని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్స్ ఏసిపి విజయ్‌కుమార్, ఇన్స్‌స్పెక్టర్ లక్ష్మీ నారయణ, ఐటీకోర్ ఇన్స్‌స్పెక్టర్ సంతోష్‌తో పాటు సైబర్, ఐటీకోర్ విభాగాలకు చెందిన ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన పొన్నం

- హుస్నాబాద్ లో పొన్నం జన ప్రభంజనం
- మాజీ శాసన సభ్యులు ప్రవీణ్ రెడ్డి, చాడ వెంకటరెడ్డిల తో కలిసి నామినేషన్ వేసిన పొన్నం ప్రభాకర్




హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 8 (అక్షరం న్యూస్):

హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ నామినేషన్ ఘట్టం అట్టహాసంగా జరిగింది. మొదటగా పొన్నం దంపతులు పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో, హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హుస్నాబాద్ లోని అనభేరి విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజక వర్గ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్ లో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, చాడ వెంకట్ రెడ్డి తో కలిసి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ

హుస్నాబాద్ నియోజకవర్గం లో అసమర్థత ఎమ్మెల్యే ఉన్నారని,పదేళ్ల బిఆర్ఎస్ అరాచకపు పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు, ప్రభుత్వాన్ని మార్చాలని అనుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే, హుస్నాబాద్ నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలపై పోరాడటానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు.గౌరవెల్లి ప్రాజెక్ట్ విషయంలో మాటి మాటికి కాంగ్రెస్ పార్టీ అడ్డం పడిందని ఆరోపణలు చేసే బిఆర్ఎస్, నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం గా ఉందని, హుస్నాబాద్ నియోజకవర్గం గత పాలకులైన దేశిని చిన్నమల్లయ్య, చాడ వెంకటరెడ్డి,బొమ్మ వెంకన్న,ప్రవీణ్ రెడ్డి ల హయాం లోనే అభివృద్ధి చెందిందని, ఈ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని అన్నారు.

# అధికారంలోకి వస్తాం... ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

**స్టేషన్ ఘనాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్8: సోనియా గాంధీ తెలంగాణ ప్రజల సంక్షేమం కొరకు ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు. బుధవారం గడప గడపకు ఆరు గ్యారెంటీలు కార్యక్రమాన్ని కుర్చపల్లి అయ్యవారిగూడెం కోమల్ల గోవర్ధన్ గిరి గ్రామాలలో గ్రామాలలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి ఆమె ప్రచారం నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను రెండు సార్లు ఎన్నికల సమయంలో మాయమాటలతో నమ్మించి ఓట్లు దండుకున్న కెసిఆర్, ముఖ్యమంత్రి అయ్యాక ప్రజల సమస్యలను గాలికొదిలేసి ఫామ్ హౌస్ లో ఉండుకుంటూ, అధికారాన్ని కుటుంబానికి అప్పజెప్పి ప్రాజెక్టుల పేరుతో ప్రజల సొమ్మును వేల కోట్లు దోచుకున్నది కెసిఆర్ కుటుంబం కాదా అని ప్రశ్నించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను నమ్మించి నయవంచనకు గురి చేసింది కెసిఆర్ ప్రభుత్వం కాదా అని విమర్శల వర్షం కురిపించారు. రెండు సార్లు మంత్రి పదవి, ఒకసారి ఉప ముఖ్యమంత్రి పదవి, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న కడియం శ్రీహరి నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశావని ప్రజల్ని ఓట్లు అడుగుతున్నావు అంటూ సూటిగా ప్రశ్నించారు.బిఆర్ఎస్ 9 ఏళ్ల పాలనలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచరని ఆమె ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతులకు ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రియం బర్స్మెంట్, 108, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదల కొరకు అమలు పరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీకె దక్కుతుందని అన్నారు.అదేవిదంగా తల్లి సోనియా గాంధీ రాబోయే ఎన్నికల్లో పేద ప్రజల సంక్షేమం కొరకు మహాలక్ష్మి పేరుతో మహిళలకు నెలకు 2500 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా పేరుతో రైతులకు 15 వేల రూపాయలు అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం తో పాటు, ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందించడం జరుగుతుంది అని అన్నారు. చేయూత పథకం ద్వారా ఇంట్లో ఇద్దరు భార్యాభర్తలు ఉంటే 5000 రూపాయలు, ఒక్కరు ఉన్నట్ట యితే 4000 రూపాయల పెన్షన్ అందించడం జరుగు తుందని అన్నారు.విద్య భరోసా పథకం ద్వారా ఏదో మధ్యతరగతి విద్యార్థులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. పేదల పక్షపాతి అయిన సోనియా గాంధీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశ పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు.మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తా అని ఆమె అన్నారు.అనంతరం వివిధ పార్టీల నుండి వచ్చిన సుమారు 100 మందిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టులోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,గాదె రమేష్, మేకల నరేందర్,కోళ్ల రవి గౌడ్, కావటి భాస్కర్ యాదవ్, తోటకూరి రమేష్, నీలం యువరాజ్,తాటికొండ వెంకటేష్ యాదవ్, మంద రమేష్, మినుముల యాదవ రెడ్డి, రాజ్ కుమార్,మినుముల వెంకట్ రెడ్డి,కొంరెల్లి,గోల్లూరి పృథ్వి, తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన సిపి



హ్వన్మకొండ బ్యూరో/నవంబర్ 08 (అక్షరం న్యూస్) తెలంగాణ శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా రాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దయిన కిష్టాపురం ఎన్నికల చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భముగా చెక్ పోస్ట్ సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీ తీరు పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు, చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తనిఖీ సమయాల్లో ప్రజలతో మార్యాదపూర్వకముగా వ్యవహరించాలని. అలాగే వారికి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్త పడాలని. అదే సమయం లో అప్రమత్తం గా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ భద్రత సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో వర్ధన్నపేట ఏసీపీ రఘు చందర్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీని వాస్, రాయపర్తి ఎస్. ఐ విజయ్ పాల్గొన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ రాయ పర్తి పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.

## సి.పి.ఐ నేతలను కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్

**చాడ వెంకటరెడ్డి,మర్రి వెంకటస్వామి లను కలిసిన కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్**




కరీంనగర్ జిల్లా బ్యూరో,08 నవంబర్ (అక్షరం న్యూస్)

"ఇండియా" కూటమి జాతీయ స్థాయి ఒప్పందం లో భాగంగా కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ బుధవారం కరీంనగర్ లోని సి.పి.ఐ జిల్లా కార్యాలయంకు వెళ్లి సి.పి.ఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి లను కలిసి తన గెలుపు కోసం సి.పి.ఐ పార్టీ సహకారం కావాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్,సి.పి.ఐ ఎన్నికల్లో ఒక అవగాహనకు వచ్చిన నేపథ్యంలో సి.పి.ఐ కార్యకర్తలు నాయకులు తన గెలుపు కోసం కృషి చేయాలని సి.పి.ఐ నేతలను కలిసి వారి సంపూర్ణ మద్దతు తెలపాలని శ్రీనివాస్ కోరగా అందుకు చాడ వెంకటరెడ్డి, మర్రి వెంకట స్వామి, కసిరెడ్డి సురేందర్ రెడ్డిలు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ దిశగా ఎన్నికల ప్రచారంలో భాగంగా సి.పి.ఐ నాయకత్వాన్ని కలుపుకొని వెళ్లాలని శ్రీనివాస్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు కిన్నెర మల్లవ్వ నాయకులు మణికంఠ రెడ్డి, కేదారి యుగేందర్ మహేందర్ సదాశివ రాయమల్లు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నా చివరి శ్వాస వరకు వేములవాడ ప్రాంత అభివృద్ధి కోసం పని చేస్తా...!

- కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న భారీ చేరికలు.
- కాంగ్రెస్ పార్టీలో చేరిన మర్రిపెల్లి గ్రామ బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు.
- కండువా కప్పి ఆహ్వానించిన అది శ్రీనివాస్.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లి గ్రామానికి చెందిన బీజేపీ,బిఆర్ఎస్ నాయకులుఅది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్,బీజేపీ పార్టీల వల్ల విసుగు చెంది ఆ పార్టీకి రాజీనామా చేశామని అన్నారు..బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాల అయిన అభివృద్ధిలో ఎటు వంటి మార్పు లేదని అన్నారు.. ..వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆలోచించి మన బీసీ బిడ్డా అయిన అది శ్రీనివాస్ కి ఓటు వేసి గెలిపించాలని అన్నారువేములవాడ ఎమ్మెల్యేగా అది శ్రీనివాస్ ని గెలిపించుకొని వేములవాడ ను అభివృద్ధి పథంలో నడిపిస్తాం అన్నారు..

## బిఆర్ఎస్ కు భారీ షాక్

-అధిక సంఖ్యలో యువత కాంగ్రెస్ లోకి చేరికలు

ఆకర్షిస్తున్న ఆరు గ్యారెంటీలు



సూర్యాపేట/నేరేడుచర్ల/ నవంబర్ 8 (అక్షరం న్యూస్):-

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం 7 వ వార్డుకు సంబంధించిన బిఆర్ఎస్ యూత్ సభ్యులు బుధవారం 15 మంది 15 కుటుంబాలు టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారిని పార్టీలోకి ఆహ్వానించి మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరెడ్డి సందీప్ రెడ్డిలు కండువాలు కప్పినారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే 6 గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై ఈ హుజూర్నగర్ నియోజకవర్గం మరియు మా రామాపురం గ్రామం అభివృద్ధి జరిగిందంటే అది ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి అని , భవిష్యత్తులో అన్ని గ్రామాలు హుజూర్నగర్ నియోజకవర్గం మొత్తం ఇంకా అభివృద్ధి జరగాలంటే ఉత్తమ్ కుమార్ రెడ్డి గెలవాలనే లక్ష్యంతో మేమంతా టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరుతున్నామని తెలియజేయడం జరిగింది.

## హుజురాబాద్ నామినేషన్ సెంటర్‌ను పరిశీలించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**చట్టం ముందు అందరూ సమానులే ప్రత్యేక మినహాయింపులు ఎవరికీ ఉండవు**

కరీంనగర్ జిల్లా బ్యూరో,08 నవంబర్ (అక్షరం న్యూస్)

నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్నందున బుధవారం నాడు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లోని హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ సెంటర్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పరిశీలించారు. నామినేషన్ సెంటర్ వద్ద తీసుకున్న భద్రతా చర్యలు, కేటాయించబడ్డ సిబ్బంది గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రెండు రోజుల్లో నామినేషన్ లు వేసే వారి సంఖ్య పెరుగనున్నందున బందోబస్తు కోసం సరిపడా సిబ్బందిని కేటాయించామన్నారు. స్థానిక పోలీసులతోపాటు కమీషనరేట్ హెడ్ క్వార్టర్ నుండి స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీములను మరియు బిఎస్ఎఫ్ బలగాలను కేటాయించామన్నారు. నామినేషన్ సెంటర్ వద్ద ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించకుండా, 100 మీటర్ల వరకు ఎవరికి అనుమతి లేదని, నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే లోపలికి అనుమతించేలా, ప్రవేశద్వారం వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ అమర్చడంతోపాటు సిబ్బందిని కూడా కేటాయించి నామినేషన్ కు వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, అనధికారిక వస్తువులేవి లోపలికి తీసుకెళ్లకుండా చర్యలు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో కమిషనరేట్ లోని అవసరమైన అన్నిచోట్ల ఫ్లాగ్ మార్చ్ లు, రూట్ మార్చ్ లు నిర్వహిస్తామని, భారత ఎలక్షన్ కమిషన్ చే




జారీ చేయబడిన నియమాల ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని, రాజకీయ పార్టీలకు వ్యక్తులకు అతీతంగా నియమావళిని అమలు చేస్తామన్నారు. శాంతి భద్ర తలకు విఘాతం కలిగించే లేదా ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించే వారిని గుర్తించి వెంటనే వారిపై కేసులు నమోదుచేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేయుటకు భారీ సంఖ్యలో ప్రజలతో ర్యాలీలు నిర్వహించుటకు అనుమతి తీసు కుంటున్నారని, అనుమతి పరిమితులు అతిక్రమించిన వారిని గుర్తించి రాజకీయ పార్టీలు, వ్యక్తులకు అతీతంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులు నమోదు చేస్తామన్నారు. గడచిన 7 రోజుల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘనగా 45 కేసులు నమోదు చేశామన్నారు. పోలింగ్ రోజు మాత్రమే అప్రమత్తంగా ఉండడం కాకుండా, ప్రిపోలింగ్ లో భాగంగా ఇప్పటి నుంచే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతున్నా మన్నారు. సమస్యాత్మక మరియు సున్నితమైన పోలింగ్ కేంద్రాలపై ఇప్పటి నుండే ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువ ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ప్రజల్లో ఎన్నికల పై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ ప్రాంతాల్లో వుండే శాంతి భద్ర తలకు విఘాతం కలిగించే వారిపై మరియు ఎన్నికల నియమావళికి భంగం కలిగించే చర్యలకు పాల్పడే వారిని ఇప్పటికే దాదాపు గుర్తించి సంబంధిత అధికారుల ముందు బైండ్ ఓవర్ చేశామని, ఒకవేళ దాన్ని కూడా ఉల్లంఘిస్తే బాండ్ పై ఉన్న పూచికత్తు మొత్తాన్ని జప్తు చేయడంతో పాటు జైలు శిక్ష కూడా విధించబడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాల కీలకమైనదని, ఎవరైనా వ్యతిరేఖ చర్యలకు పాల్పడితే పోలీస్ పరంగా చాల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. చట్టం ముందు అందరూ సమానమే. ప్రత్యేక మినహాయింపులు ఎవరికీ ఉండవన్నారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయ బడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ జీవన్ రెడ్డి, హుజురాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## కారంపొడి గ్యాంగ్ అరెస్ట్



పట్టుకుకొన్నవరంగల్ సిసిఎస్,హన్మకొండ పోలీసులు స్వాదినం చేసుకొన్న మొత్తం విలువ రూ. 19,00,000/-

1) 321 గ్రాముల బంగారు నగలు విలువ రూ. 17,70.000/-

2) 946 గ్రాముల వెండి నగలు విలువ రూ. 70.000/-

3) 4-మొబైల్ ఫోన్లు విలువ రూ. 40,000/-

4) దొంగతనాలు చేయడానికి ఉపయోగించిన హీరో హెూండా స్ప్లెండర్ మోటార్ %చీశీ. ు్రా 24 ు% 3838 విలువ రూ. 20,000/-

హన్మకొండ బ్యూరో /నవంబర్ 08 (అక్షరం న్యూస్)

అరెస్ట్ చేయబడిన నిందితుల వివరాలు:

1) %వీఎ%, అబ్జల్ పాషా ఏ లొట్టి %ూ/శీ% హుస్సేన్ , వ: 25 సం:లు, ముస్లిం,వృత్తి: వాటర్ సర్వీసింగ్ వర్క్, %=/శీ% కాకతీయ కాలని, హన్మకొండ.

2) %వీఎ%, ఫహీం అక్రం, %ూ/శీ% సలీం, వ: 32 సం:లు, ముస్లిం,వృత్తి: %ూజ% మెకానిక్ %=/శీ% బొక్కలగడ్డ, హన్మకొండ

3) %వీఎ%, షాహెద్ %ూ/శీ% నసీర్ , వ: 23 సం:లు, ముస్లిం, వృత్తి: పాత ఇనుప సామాను వ్యాపారం, %=/శీ% లష్కర్ బజార్, హన్మకొండ

4) %వీఎ%, గౌసే పాషా %ూ/శీ% రఫీక్, వ: 23 సం:లు, ముస్లిం,వృత్తి: చికెన్ సెంటర్ వర్కర్, %=/శీ% బొక్కలగడ్డ, హన్మకొండ

5) %ూఎ%. అస్లాం %ూ/శీ% గౌస్, వ: 24 సం:లు, ముస్లిం,, వృత్తి: వాటర్ సర్వీసింగ్ వర్క్, %=/శీ% బొక్కలగడ్డ, హన్మకొండ

6) రఫీక్ - రిసీవర్

7) రేహేనా బేగం - రిసీవర్

నిందితులు ఆన్లైన్ లో బెట్టింగ్ లు ఆడుతూ, మద్యం త్రాగుడుకు అలవాటుపడి జల్సాలు చేస్తూ వారి జల్సుసాల కోసం సులువుగా డబ్బులు సంపాదించడానికి రిసీవర్లు అయిన ఫఫీక్ మరియు రెహన బేగం ల ప్రోత్సాహం తో రాత్రి పూట దొంగతనాలు చేయాలనీ, ఆనవాళ్ళు దొరక్కుండా నేరస్తలంలో కారంపొడి చల్లి దొంగిలించిన సొమ్మును అమ్మి సొమ్ము చేసుకోని జల్సాలు చేయడం.

నిందితులగత చరిత్ర

నిందితులు ఐదుగురు ఒకే కమ్యూనిటీకి చెందినవారు. అందరు వాటర్ సర్వీసింగ్ మెకానిక్ పనులు చేస్తుంటారు. వారు చేసే పనులద్వారా ఒకరినొకరు పరిచయం ఏర్పరచుకొని మద్యం త్రాగుతూ ఆన్లైన్ లో బెట్టింగ్ గేమ్ లు ఆడుతూ డబ్బులు పోగొట్టుకొని, అట్టి పోగొట్టుకోన్న డబ్బులను తిరిగి పొందుటకు గాను అందరు కలిసి దొగాతనాలు చేయాలనీ ప్లాను వేసుకొన్నారు.వారి యొక్క ప్లాన్ లో భాగంగా నిందితులు ఐదుగురు కలిసి ఈ సంవత్సరం జూన్ నెల నుడి హన్మకొండ ఖాజీపేట్ కె యు సి పోలీసు స్టేషన్ ల ఏరియాలలో నిందితుడైన అబ్జల్ యొక్క మోటార్ సైకిల్ పై పలు కాలనీ లలో రాత్రిపూట తిరుగుతూ తాళాలు వేసిఉన్న ఇండ్ల తాళాలు పగలగొట్టి ఇండ్లలోకి చొరబడి బీరువాలు తెరిచి బంగారు వెండి నగలు, నగదు డబ్బులను దొంగిలించినారు వాటి వివరాలు.

హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధి లోని లష్కర్ బజార్, న్యూ రాయపూర, కాకతీయ కాలనీ ఏరియాలలో మూడు ఇండ్లతాలలు పగలగొట్టి బంగారు, వెండి నగలతో పాటు నగదు డబ్బులను దొంగిలించినారు.

కాజిపేట పోలీస్ స్టేషన్ పరిధి లోని ఫాతిమా నగర్, సోమిడి ఏరియాలలో రెండు ఇండ్ల తాలాల పగలగొట్టి బంగారు, వెండి నగలు, మరియు నగదు డబ్బులను దొంగిలించి ఆనవాల్లు దొరకకుండా ఇండ్లలో కారం పొడి చల్లినారు. కె యు సి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్లసింగారంలో నిందితులు రెండు ఇండ్ల తాళాలు పగలతోట్టి దొంగతనాలు చేయడానికి ప్రయత్నించినారు.

పై దొంగతనాల విషయమై సంబదిత పోలీస్ స్టేషన్ లలో కేసులునమోదుకాగ వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, సూచనల మేరకుక్రైమ్ డి సి పి డి.మురళీధర్ , క్రైమ్ ఎ సి బి .మల్లయ్య స్వీయపర్యవేక్షణలో సి సి ఎస్ ఇన్స్పెక్టర్ బి.శంకర్ నాయక్, సి సి ఎస్ హన్మకొండ క్రైమ్స్ తోకలిసినిందితుల ఆచూకి కోసం శాస్త్రీయ, సాంకేతిక సమాచారం ఆదారంగా మంగళవారం రోజునా నిందితులను హన్మకొండ చౌరస్తా వద్ద పట్టుకొని వారి నుండి దొంగాసోత్తును, మోబైల్లను, దొంగతనాలు చేయడానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ ను, ఇనుప స్క్రు డ్రైవర్ మరియు ప్లగ్ పాన లను స్వాదీనం చేయడం జరిగింది. పై దొంగతనాలకుపాల్పడిన నిందితులనుపట్టుకొని దొంగ సొత్తు ను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ డిసిపి డి. మురళీధర్ , క్రైమ్ ఏసిబి బి మల్లయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బి శంకర్ నాయక్, ఐ టికోర్ ఎ ఎ ఓ ఎండి సల్మాన్ పాషా,హన్మకొండఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్ ఐ టి యాదగిరి, .సంపత్ కుమార్, రాజేందర్, బాపు రావు, క్రైం టీమ్స్ గోపాల్ రెడ్డి, తిరుపతి, ఆషాబీ, హెడ్ కానిస్టేబుళ్లు అంజయ్య, రోషన్ అలీ, సదయ్య, షర్ఫుద్దిన్, కనకసారయ్య, రవికుమార్, మహమ్మద్ అలీ, వేణుగోపాల్, జంపయ్య, మనోహర్, జహినుల్లబుద్దిన్, కానిస్టేబుల్లు శ్రీనివాస్, చంద్రశేకర్, సదానందం, వంశీ, విశ్వేశ్వర్, వినోద్, నర్సింహులు, నజీరుద్దిన్, శ్రీకాంత్, సూర్యప్రకాష్, కుమార స్వామి,మరియు హన్మకొండ ఎస్ ఐ సందీప్,క్రైమ్టీమ్స్ లను, కోర్ నగేష్, ప్రవీణ్ లను కమిషనర్ అభినందిచినారు.

## భూసురాయి గ్రామాన్ని సందర్శించిన వైద్యశాఖ బృందం

**రెండు సంవత్సరాల లోపు డ్రాప్ అవుట్ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.08 /అక్షరం న్యూస్‌బీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జె. వి .ఎల్ శిరీష ఆదేశానుసారం, ఆళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారుమూల గ్రామమైన భూసురాయి గ్రామాన్ని వైద్యశాఖ బృందం సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్ రెండు సంవత్సరాల లోపు డ్రాప్ అవుట్ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగినది . గ్రామ ప్రజలకు వ్యాధి నిరోధక టీకాలు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన, ఆళ్లపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేవంత్, ఉలవనూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ సుందర్, ఏ ఎం ఓ గొంది వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ ఎపిడమాలజిస్ట్ ఇమ్మానియేల్, సబ్ యూనిట్ ఆఫీసర్లు హరికృష్ణ, జేతు వైద్యశాఖ అందించిన ఈ సేవలకు గాను ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# అట్టహాసంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

**అవినీతిపరులను ఓడించండి, ప్రజాసంక్షణం కోసం పాటుపడే వారిని గెలిపించండి - అంబటి జోజి రెడ్డి**



కరీంనగర్ జిల్లా బ్యూరో,08 నవంబర్ (అక్షరం న్యూస్)

కరీంనగర్ నియోజకవర్గం బరిలో ఆల్ ఇడియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా అంబటి జోజి రెడ్డి కరీంనగర్ పట్టణంలోని సెయింట్ ఆల్ ఫోన్స్ గ్రౌండ్ నుండి ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దారి పొడుగునా అంబటి జోజి రెడ్డి జిందాబాద్, సింహం గుర్తుకే మన ఓటు.. సింహం గుర్తు జిందాబాద్ అంటూ ర్యాలీ జనం నినాదాలు చేశారు. ఒకసారి ఇప్పుడు నాకు కొన్నిచోట్ల ఆయా వీధుల మహిళలు మంగళహారతులు పట్టి, పూలు చల్లారు దీవెనలు అందించారు.అంబటి జోజి రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ అవినీతి గురించి ప్రశ్నించడం జరిగిందని, రైతుల రుణమాఫీ గురించి, అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులు ఆవేదన చేరుతున్న సమయంలో వారి గొంతుకనై నిలబడి రైతు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది, ప్రజల పక్షం వహించి ప్రభుత్వాన్ని ప్రతి విషయంలో నిలదీసి ప్రజలకు మేలు చేకూర్చేపనిని నిరంతరం చేస్తూ వస్తున్నాను అని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజలకు మేలు చేకూర్చే పని చేసిన వాడిని, ప్రజా సమస్యలపై పోరాడిన వాడిని, ప్రభుత్వ అవినీతిపై గళం ఇచ్చిన వాడిని, సుభాష్ చంద్రబోస్ ఆశయాల మేరకు, ప్రజల కోసం పనిచేస్తూ, అన్ని కులాలను కలుపుకొని పోయి అని కులాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, కుల మత జాతి రహిత సమాజం కొరకు పాటుపడతానని, అందరి కోసం అందరివాడిగా సేవలు అందిస్తానని, కరీంనగర్ నియోజకవర్గం ప్రజలకు, నియోజకవర్గస్థాయి మేనిఫెస్టో, ప్రజలకు అందించే సేవల పత్రమును ఇంటింటికి పంపిని చేయడం జరిగిందని, సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని, మేనిఫెస్టో ప్రకారం, నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించని యెడల గల్లా పట్టి అడగవచ్చు, ఆ స్వేచ్ఛ అధికారం నియోజకవర్గ ప్రజలకు ఉంటుందని హామీ ఇస్తున్నాను అని అన్నారు. అంబటి జ్యోతి రెడ్డితో చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థి ముత్యాల విజయకుమార్, పెద్దెల్లి శేఖర్, రాజశేఖర్ గౌడ్, పులిమాటి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ రావును కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి..

- దయాకర్ రావు కు రాజకీయ భిక్ష యతి రాజారావు పుణ్యమే..
- దయాకర్ రావు నన్ను రాజకీయాల్లో లేకుండా చేయాలని చూశాడు
- నీ ఊసరవెల్లి రంగులు జనాలకు అర్థం అయ్యాయి..
- యశస్విని ఝాన్సీ రెడ్డితోనే పాలకుర్తి అభివృద్ధి సాధ్యం..
- మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు..



మహబూబాబాద్/ పెద్దవంగర/ నవంబర్08/ అక్షరం న్యూస్/.

మండలంలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి నెమరు గొమ్ముల యతి రాజారావు కుమారుడు నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు ను పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి తన స్వగృహంలో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. తనతో పాటు మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,రాష్ట్ర నాయకులు, రైతు సమన్వయ సమితి కమిటీ మెంబర్ జాటోద్ నెహ్రూ నాయక్, మాజీ ఎంపీపీ వెంకన్న, పోచంపల్లి ఉపసర్పంచ్ శేఖర్ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కోరారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రవీణ్ రావు మాట్లాడుతూ దయాకర్ రావుకు రాజకీయ బిక్ష పెట్టింది నా తండ్రి. నియోజకవర్గంలో తన కు మేము మా కుటుంబం అవకాశమిస్తే మాకె అవకాశాలు లేకుండా చేసిన దుర్మార్గుడని, కింది స్థాయి నాయకులు ఎదిగితే ఓర్వలేని దగుల్బాజీ ఈ పాలకుర్తికి నువ్వు చేసింది ఏమీ లేదు ఎలక్షన్ల ముందు నువ్వు మార్చే ఊసరవెల్లిరంగులు జనాలకు అర్థం అయ్యాయని పాలకుర్తిలో నీ ఓటమి ఖాయం అయిందని ఆయన అన్నారు. పాలకుర్తిలో అభివృద్ధి హనుమండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డి తోనే సాధ్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కాకినాడ హరి ప్రసాద్ రావు, పిఏసిఎస్ మాజీ సభ్యులు నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, బాపురెడ్డి, వెంగళరావు, నరేందర్ రెడ్డి, విజయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామంచికల్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 8 అక్షరం న్యూస్ :/

కామంచికల్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. సిపిఐ కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కొన్నారు.



## 5వ డివిజన్ లో బిఆర్ఎస్ ముమ్మర ప్రచారం...

ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 8 అక్షరం న్యూస్ :/

ఖమ్మం నగరంలో 5వ డివిజన్, లో బీరస్ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు సల్వాది వెంకన్న కార్యదర్శి కోలేటి రాధాకృష్ణ డివిజన్, లో ఇంటింటికి తిరిగి పువ్వాడఅజయ్ గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కోలేటి రాధా కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ చరిత్రలో ఏనాడైనా మంత్రి పదవి వచ్చిందా ఇంత అభివృద్ధి జరిగిందా అని అన్నారు. జరిగిన అభివృద్ధి ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎవరిది కొనసాగాలంటే అజయ్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొట్టి కొమరయ్యబిఆర్ఎస్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు .

## నేడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామినేషన్

**నాయుడు పేట జంక్షన్ నుంచి కాల్వొడ్డు వరకు ర్యాలీ**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 8 అక్షరం న్యూస్:/ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి గా గురువారం నామినేషన్ ను దాఖలు చేయనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉదయం 11గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడు పేట జంక్షన్ నుంచి కాల్వొడ్డు వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో పాటు సీపీఐ శ్రేణులతో కలిసి నడుచుకుంటూ ర్యాలీ గా వెళ్లి పాలేరు నియోజక వర్గ ఆర్వో కార్యాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. కావున కాంగ్రెస్, సీపీఐ శ్రేణులు పెద్దఎత్తున హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో 70 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 8 అక్షరం న్యూస్ :/

ఖమ్మం రూరల్ మండలంలో రేగుల తండాలో 70 కుటుంబాలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బుధవారం వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సీపీఐ తో ఆత్మీయ సమావేశం. రేగుల తండాలో సీపీఐ, కాంగ్రెస్ ఆత్మీయ సమావేశంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చందాలు, దందాల పాలనకు చరమగీతం పాడుదాం అన్నారు. కన్నే టి వెంకన్న, మద్ది మల్లారెడ్డి, వీరారెడ్డి, దరావత్ బాబు, గుడిసె నాగేశ్వరరావు, సంతూ, ఏలూరు భాస్కరరావు, ఎర్రబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన నేలపట్ల సర్పంచ్...

- సీపీఎం కుటుంబాలు పొంగులేటి
- ప్రసాద్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి.....



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 8 అక్షరం న్యూస్ :/**

కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామ సీపీఎం సర్పంచ్ రెంటాల ధనమ్మ ఆ పార్టీని వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. ఆమెతోపాటు మాజీ ఎంపీటీసీ, వార్డుసభ్యుడుసహా50కుటుంబాలు బుధవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి నేలపట్ల వెళ్లి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రెండు పర్యాయాల బీ ఆర్ఎస్ పాలన నచ్చక శీనన్న వెంట నిలిచిన మీ అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు.ఇంకా కాంగ్రెస్లో చేరిన వారిలో మాజీ ఎంపిటిసి రెంటాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, వార్డు సభ్యుడు వవీరభద్రం, నీటి సంఘం చైర్మన్ నూకల బాబు, తుడుం కోటయ్య, ప్రభాకర్ రావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ జూపల్లి గోపాలరావు, నాయకులు హఫీరుద్దీన్, జొన్నలగడ్డ రవి, రామిరెడ్డి పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం ఎంపీపీ సర్పంచులు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 8 అక్షరం న్యూస్:/

తిరుమలాయపాలెం మండల ఎంపీపీ బోడా మంగీలాల్ తో పాటు ఎంపీటీసీలు సర్పంచులు చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంగీలాల్ మాట్లాడుతూ కొందరు ఏకపక్ష పోకడలు వలన మమ్మల్ని కాంగ్రెస్ వైపు నడిపించాయని అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర కాంగ్రెస్, ను అధికారంలో కి తెస్తున్నదని నమ్మకం కలిగింది అన్నారు. అవమానం మాకు మిగిలింది అన్నారు. శీనన్న శపథం నెరవేర్చాలనేసంకల్పం మాదిఅని పేర్కొన్నారు. మద్దినేని బేబీ స్వర్ణకుమారి, కోరం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కందాల నామినేషన్...




ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 8 అక్షరం న్యూస్:/

తొలిత మారెమ్మ తల్లి దేవాలయం దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించి పాలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కందాల ఉపేందర్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.ఎన్నికల రిటర్ని%శీ%గ్ అధికారికి ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ డబ్బు అహంకారంతో కొందరు బయట వ్యక్తులు వచ్చి మాటలు చెబుతున్నారని అన్నారు. ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమాన్ని అందించిన ఘనత బి ఆర్ఎస్ ప్రభుత్వాన్ని దని అన్నారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. ఎంపీ నామా నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి ,జడ్పీ వైస్ చైర్ పర్సన్ మరికంటి ధనలక్ష్మి ,కందాళ దీపిక జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్న ఉద్యమ బిడ్డను....

- మరోసారి అవకాశం ఇవ్వండి..
- నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి..



వరంగల్, నెక్కొండ, నవంబర్08, అక్షరం న్యూస్:

రానున్న ఎన్నికల నేపథ్యంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి, మంగళవారం మండలంలోని రామన్న కుంట తండా, టికె తండా,అమీన్ పేట, పనికర, దీక్ష కుంట, దేవుని తండా, సీతారామ పురం, ముదిగొండ, బంజరు పల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి గడపగడపకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్న ఉద్యమ బిడ్డను నేను, నాకు పోటీగా నిలబడ్డ వారి పనితనమేంటో మీకు తెలుసనీ, మరోసారి దొంగ సానుభూతితో మీ ముందుకొస్తున్నారని, గతంలో ఏ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధిని నేను చేశానని, ఆపదలో అర్థరాత్రైనా నా తలుపు తట్టే సాన్నిహిత్యం నాతో మాత్రమే ఉందని, ఇరిగేషన్ సర్క్యూట్ మీద కనీస అవగాహణ లేని వాళ్ళు నేడు నీళ్ళు, వ్యవసాయంమాట్లాడటం హాస్యాస్పదమన్నారు.

కరోనా లాంటి ఆపద కాలంలో పత్తాలేనోళ్లకు ఎన్నికలు రాగానే ప్రజల మీద ప్రేమ పుట్టుకొచ్చిందన్నారు. అలాంటి పరిస్థితుల్లో సైతం నిత్యం అందుబాటులో ఉండి తక్షణ సహాయం అందించాలన్నారు. పేదింటి బిడ్డగా నీతి నిజాయితీతో కూడిన నిస్వార్థపూరిత నాయకుడినని, కుళ్ళు కుతంత్రాలు నా జీవితంలో లేవని,ప్రతీ పేదింటి మధ్య తరగతి కుటుంబాల ఆరిక ఉపయోగపడే సంక్షేమ చేయూతకు ఎంతగానో పథకాల బిఆర్ఎస్ పాల్పడుతున్నపార్టీవని, ప్రజాశీస్సుల మధ్య ఉప్పెనలా కొనసాగుతున్న ప్రచార యాత్ర, అడుగడుగున బ్రహ్మరథం లబ్ధి దారులు, రైతన్నలను చూసి, ఈసారి కూడా ఓటమి తప్పదని అసత్య ప్రచారాలు చేస్తూ, మరో కొత్త వేషానికి తెరతీసున్న అవతల పార్టీల అసమర్థపు రాజకీయాలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, నేను చేసిన అభివృద్ధిని చూసి నాకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నియోజక వర్గాన్ని అన్ని విధాలా చేస్తానని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జాటోత్ రమేష్ నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు సూరయ్య, పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, నాయకులు హరికిషన్, గుంటుక సోమయ్య, రమేష్ యాదవ్, తాటిపల్లి శివకుమార్, దాసరి శ్రీనివాస్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగమాటల పార్టీలను నమ్మకండి మీ కళ్ళ మందు ఉన్న అభివృద్ధి చేసినవాళ్ళకు పట్టంకట్టండి

- నర్సంపేట ప్రజలను నమ్మించి మోసం చేసిన వ్యక్తి రేవూరి..
- రేవూరిని నమ్మితే ఆగం అవుతారు..ఓడిపోయాక మళ్ళీ నర్సంపేట పారిపోతాడు..
- గడప గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిది..
- ఆత్మకూరు మండల కేంద్రంలో అధిక నిధులతో అభివృద్ధి చేసుకున్నాం..
- 60 ఎండ్లు ప్రజాధనం దోసుకుతిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..నేడు ఆరు గ్యారెంటీలని కొత్త డ్రామా మొదలుపెట్టారు..
- కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదు..ఆరు గ్యారెంటీలు దేవుడెరుగు..
- ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి..



హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం /అక్షరం న్యూస్

పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన పరకాల బి.ఆర్.యస్.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవంబర్ ముప్పైన వేలుకి ఇంక్.. డిసెంబర్ 3వ తేదీన తెలంగాణ అంతటా పింక్.. పక్కాగా మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం..వచ్చిన తర్వాత ఆడబిడ్డ లకు రూ.400కే సిలిండర్ ఇస్తాము ..ఆసరా పెన్షన్ రూ.5000 కాబోతుంది .అడబిడ్డలకు నెలకు రూ.3000 చొప్పున ఇచ్చే పథకాన్ని సీఎం కేసీఆర్ అమలు చేయబోతున్నారని,దీంతో ఇంట్లో అత్తకు రూ.5000 పెన్షన్ , కొడలుకు రూ.3000 రాబోతున్నాయని,కేసీఆర్ బీమా ద్వారా ఏ ఆధారం లేనివారికి రాష్ట్రంలో తెల్ల కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా కల్పించబోతున్నామని అన్నాడు ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత భూముల రేట్లు పెరిగాయని అన్నారు.టెక్స్ టైల్ పార్క్ లో ఎంతో మంది యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నాడు .పదేండ్లు పత్తా లేని రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికలనగానే వచ్చి నాకు ఓట్లేయమని అడుగుతుండు..నియోజకవర్గంలో ప్రతి రోజు కాంగ్రెస్ పార్టీ నుండి యువకులు,నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరుతుండటంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రేవూరి ప్రకాష్ రెడ్డి ఉన్నాడు.కాంగ్రెస్ పార్టీ నాయకులే ఆయనను నమ్మే స్థితిలో లేరన్నారు.ఇక ప్రజలెక్కడ నమ్ముతారు.

ప్రకటించిన అభ్యర్థులకే గ్యారంటీ లేదు..ఇక ఆరు గ్యారంటీలకు దిక్కు ఎక్కడది..?.కాంగ్రెస్ అంటే కబ్జాలు..స్కాములు..నీళ్ల నుండి నిప్పు వరకు..నేల నుండి ఆకాశం వరకు అన్నింట్ల స్కాములు..కుంభకోణాలు.అసలు తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పట్టపగలు ఎమెల్యేను కొనబోయి అడ్డంగా దొరికి బెయిల్ పై బయట ఉన్న దొంగ.అలాంటి దొంగ నాయకత్వంలో పని చేస్తూ ఓట్ల కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తుండు రేవూరి..

సాక్షాత్తు సోనియా గాంధీ,రాహుల్ గాంధీలు నేషనల్ హైరాడ్ స్కాములో విచారణ ఎదుర్కుంటున్న దోషులు.. ఇలాంటి నాయకత్వం కింద పని చేస్తున్న రేవూరి ప్రకాష్ రెడ్డిని పరకాల ప్రజలు నవ్వుకుంటున్నారు.ఒకరిపై విమర్శ చేసే ముందు ఆత్మవిమర్శ చేసుకొని మాట్లాడాలి.

ఆరుగ్యారంటీలంటూ కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను మోసం చేయాలనుకుంటుంది..పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో ఇదే విధంగా ఆరు గ్యారంటీలంటూ కన్నడ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు నెలలు తిరగకముందే చేతులేత్తేసిన వార్తలను రోజు చూస్తునే ఉన్నాము..అలాంటి కాంగ్రెస్ ను నమ్మితే ఆగమయినట్లే..కాంగ్రెస్ పాలన అంటే కరెంటు కష్టాలు..నీళ్ల కోసం ఖాళీ బిందెలతో ధర్నాలు..రైతన్నలు ఆత్మహత్యలు.. మహిళలకు రక్షణ లేకపోవడం ..ఇలాంటి కాంగ్రెస్ ను ఆదరిద్దామా..?

బీఆర్ఎస్ అంటే ఇరవై నాలుగంటల కరెంటు.. మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి స్వచ్ఛమయిన తాగునీళు ..కాళేశ్వరం ప్రాజెక్టు..కళ్యాణ లక్ష్మీ..కేసీఆర్ కిట్లు ఇలా ఒక్కటెమిటి నాలుగోందల సంక్షేమాభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న ఘనమైన చరిత్ర సొంతం..

నర్సంపేట,వరంగల్ వెస్ట్ మాదిరిగా పరకాల ప్రజలు కూడా ఓడించడం ఖాయమని తెల్సి రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రగల్భాలు...అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నాడు.

పచ్చబడిన తెలంగాణను చూసి ఊరుకోలేక రాబంధులు వచ్చినట్లు మళ్లీ మనముందుకు వస్తున్నారు..,కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మితే అగమై గోస పడేది మనమేని ఆలోచించుకోవాలని అన్నారు.ఎవరు మన మధ్య ఉన్నారు,ఎవరు మనతో ఉన్నారు. ఎవరు మనకు మంచి చేస్తున్నాడు . పదేండ్లలో చేసింది చాలా ఉంది..ఇంకా చేయాల్సిందని అన్నాడు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## మళ్ళీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా..ఎమ్మెల్యే చల్లా

హన్మకొండ జిల్లా /దామెర మండలం /అక్షరం న్యూస్ :

పరకాలలో దిగిన ప్యారాశుట్ నాయకులను తిరిగి సాగనంపాలి..చల్లా ధర్మారెడ్డి.

పరకాల నియోజకవర్గంలోని దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామంలో ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టిన పరకాల బి.ఆర్.యస్.పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకుంటే 60 ఏండ్లలో నట్టేట్ట ముంచారని,ఎలాంటి అభివృద్ధి జరగలేదని, నేడు తెలంగాణ అభివృద్ధి పథంలో నడుపుతున్న ఏకైక నాయకుడు కేసీఆర్ ను గెలిపిస్తేనే రాష్ట్ర భవిష్యత్ బాగుంటుందని , భద్రంగా ఉంటుందని అన్నాడు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్ ఇస్తుందని, మీకు 3 గంటల కరెంట్ కావాలా ,కేసీఆర్ ఇచ్చే 24 గంటల కరెంట్ కావాలో ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నాడు .గత పదేండ్ల కాలంలో తెలంగాణ ప్రశాంతంగా ఉందని అన్నారు.మళ్ళీ బి.ఆర్.యస్.పార్టీ ని గెలిపించుకుంటే అభివృద్ధి జరుగుతుందని,లేకుంటే అధోగతి అవుతుందని ,ఆగం కాకండి ఆలోచించి పనిచేసే బి.ఆర్.ఎస్.పార్టీకి ఓటు వేసి మరింత అభివృద్ధిని కొనసాగించుకుందామని అన్నారు.పరకాలలో ఎన్నికలప్పుడు వచ్చే ప్యారశుట్ నాయకులకు నియోజకవర్గ ప్రజల్లో స్థానం లేదని,మరొక్కసారి నన్ను ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేసి యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తానని హామీ ఇచ్చాడు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## నర్సాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నామినేషన్ వేసిన గాలి అనిల్ కుమార్...




మెదక్, బ్యూరో / హత్నూర/ నవంబర్,08( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నర్సాపూర్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గాలి అనిల్ కుమార్ నామినేషన్ లో భారీ జన సమీకరణతో దద్దరిల్లిన కాంగ్రెస్ జనం మధ్యన నామినేషన్ కు తరలివచ్చినా మహిళల ఆటపాటలతో కాంగ్రెస్ శ్రేణులతో కూడిన భారీ ర్యాలీ నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసింది మేము పార్టీని బలపరిచింది మేము అధిష్టానం మరొకసారి ఆలోచించి బిఫాం నాకు ఇవ్వాలని నర్సాపూర్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ నామినేషన్




కోహెడ/సిద్దిపేట, నవంబర్ 08(అక్షరం న్యూస్)

హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ నామినేషన్ ఘట్టం అట్టహాసంగా జరిగింది. మొదటగా పొన్నం దంపతులు పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో, హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హుస్నాబాద్ లోని అనభేరి విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజక వర్గ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్ లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు అందజేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, చాడ వెంకట్ రెడ్డి లు ఉన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో అసమర్థత ఎమ్మెల్యే ఉన్నారని, పదేళ్ల టిఆర్ఎస్ అరాచకపు పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు ప్రభుత్వాన్ని మార్చాలని అనుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే, హుస్నాబాద్ నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలపై పోరాడటానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్ట్ విషయంలో మాటిమాటికి కాంగ్రెస్ పార్టీ అడ్డం పడిందని ఆరోపణలు చేసే బిఆర్ఎస్, నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం గా ఉంది. హుస్నాబాద్ నియోజకవర్గం గత పాలకులైన దేశిని చిన మల్లయ్య, చాడ వెంకటరెడ్డి, ప్రవీణ్ రెడ్డి ల హయాం లోనే నని ఈ పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని అన్నారు.

## బీఆర్ఎస్ లోకి భారీ చేరికలు



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 8/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామ యువకులు ,పెద్దలు పెద్ద ఎత్తున బుధవారం సాయంత్రంఎమ్మెల్యే జాజల సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జాజల సురేందర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీ ఆర్ ఎస్ లోకి చేరినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణ, వెల్లుట్ల సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు, బీఆర్ఎస్ నాయకులు సూతర్ సాయిలు,గంటసాయిలు బొగ్గుల సాయిలు రమణ,తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 08/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డ తెలిపారు. బుధవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి నుంచి వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరారు. వారిని తోకల శ్రీనివాస్ రెడ్డి కండువా కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ తెలంగాణ లో కచ్చితంగ అధికారం లోకి వస్తుందన్నారు.బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం బీజేపీ తోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. బీజేపీ నుండి టికెట్ దక్కించుకున్న తోకల శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



## రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం : జైపాల్‌రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 08/ అక్షరం న్యూస్ :**

రాజేంద్ర నగర్ నియోజకవర్గం తోండుపల్లి గ్రామం శంషాబాద్ లో టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటున్న విజయభేరీ సభ కు నియోజకవర్గ పిసిసి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల తో కలిసి కోకపేట నుండి భారీ ఎత్తున సభకు బయలుదేరి వెళ్లారు. బుధవారం తొండుపల్లి గ్రామం శంషాబాద్ లో టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా రాజేంద్ర నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ కు మద్దతుగా విజయ భేరి భను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం పీసీసీ సభ్యులు ముంగి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముంగి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సులువేనని అన్నారు. ప్రతి నాయకుడు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కౌన్సిలర్లు మాజీ వార్డ్ మెంబెర్స్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది. : మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 08/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపల్ పరిధిలో బీఆర్ ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నార్సింగి మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి అన్నారు. బుధవారం 2వ వార్డు వివేకానందనగర్ లో శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. భారాస ప్రభుత్వం చేపట్టిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం : కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 08/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో బీజేపీ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి అన్నారు. బుధవారం అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ లో రాజకీయ మార్పు బీజేపీ తోనే సాధ్యమని, ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ఇక్కడ గెలిచేది మాత్రం బీజేపీ పార్టీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే బీజేపీ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు.బీజేపీకి ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని తెలిపారు.ఈ ఎన్నికల్లో బీజేపీ చేతిలో కాంగ్రెస్, బీఆర్ ఎస్ ఓటమి ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీ.ఎల్. ఎం గార్డెన్‌లో బీజేపీ సమావేశం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 08/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ అసంబ్లీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం రాజేంద్రనగర్ అసంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన కాటేదాన్ లోని టీఎల్ఎం గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కర్ణాటక రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి రాజేష్, చేవెళ్ళ మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ రాజేంద్రనగర్ గడ్డపై బీజేపీ బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థి బీసీ అని ప్రకటించడంతో బీజేపీ వైపే ప్రజలంతా మొగ్గుచూపుతున్నారని అన్నారు. బీజేపీ మ్యానిఫెస్టో ఉచిత విద్య ఉచిత వైద్యం అందించడమని, బీసీని సీఎం అభ్యర్థిగా ప్రకటించడమని, మరో ఐదు సంవత్సరాలు ఉచిత రేషన్ బియ్యం ఇవ్వడమని తెలిపారు.రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనకు పార్టీ పెద్దలు జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలిపారు. నలభై ఏళ్లుగా బీజేపీ పార్టీలో ఉంటూ జీవితాల్ని త్యాగం చేసి అహర్నిశలు పార్టీ బలోపేతానికి శ్రమించిన నాయకుల అండదండలు తనతో ఉన్నందున పార్టీకోసం నిరంతరం పని చేస్తున్న కార్యకర్తలు అండగా ఉన్నారని బీజేపీ గెలుపుకు ఇవే పునాధులని అన్నారు. అందరి సహకారంతో వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ జండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ అంజన్ కుమార్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్.మాల్లారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి వై. శ్రీధర్, మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కే నరేదర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రయ్య, జోగి రవి, కార్పొరేటర్లు భూపాల్ గౌడ్, ఇందిరా, శ్వేతా రెడ్డి, రాచురి రాజశేఖర్, కాడెం సుధాకర్, డీ.లక్ష్మీనారాయణ, అడికే రాజు, అడికె జనార్దన్, సాబాధ విజయ్ కుమార్, బాబు రావు, మహేష్ యాదవ్, భిక్షపతి యాదవ్, బీరప్ప, నిఖిల్, విక్రమ్ చారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శంషాబాద్ మండలం మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ళ మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కొండా విశ్వేశ్వరరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి నామినేషన్ కు బయలుదేరిన శివంపేట మండలం నాయకులు కార్యకర్తలు

**మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో**



**మెదక్ బ్యూరో /శివంపేట/ నవంబర్ 08 (అక్షరం న్యూస్)**

మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తం గా ఉన్నటువంటి కార్యకర్తలు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకాంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు అశేష జన వాహిని మధ్య డీజే సప్పులతో బ్యాండ్ బ్యాండ్ మేళాలతో, కళాకారుల నృత్యాలతో, నర్సాపూర్ చౌరస్తా నుండి ఆర్టీవో కార్యాలయం వరకు ఊరేగింపుగా బయలుదేరి నామినేషన్ వేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంపీటీసీలు జడ్పిటిసిలు సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## కేసిఆర్ బహిరంగ సభకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి జాజాల సురేందర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 8/అక్షరం న్యూస్: నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల15వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి బిఆర్ ఎస్ అధినేత కేసిఆర్ భారీభ హిరంగ సభ నిర్వహిస్తున్నందున బుధవా రం ఎల్లారెడ్డి పట్టణంలోని సాయినగర్ వెం చర్ లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేం దర్ మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ తో కలి సి సభస్థలిని పరిశీలించారు. వారి వెంట ఎ ల్లారెడ్డి మునిసిపల్ చైర్మన్ కుడుముల స త్యనారాయణ, జెడ్పిటిసి లు ఉషా గౌడ్, ఉమ్మనగారి మనోహర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, కౌన్సిలర్ లు నీలకంఠం,బూమ్ గారి రాము నాయకులు బాలరాజ్ గౌడ్, కృష్ణ గౌడ్ శ్రీనివాస్,ఇమ్రాన్, ముజీబ్, షరీఫ్ భాయ్, రాజు తదితరులు ఉన్నారు.

## ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 08 (అక్షరం న్యూస్)

ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ను తిమ్మాపూర్ మండలం మల్లాపూర్, పోరండ్ల గ్రామాలలో కరీంనగర్ ప్రాంతీయ పశుసంవర్ధక శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో పాడి పశువుల ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరాలు నిర్వహించారు.పాడి పశువుల పునరుత్పత్తి సమస్యలపై అపారా అనుభవం విజ్ఞానం కలిగి ఉన్న ప్రత్యేక సీనియర్ అధికారులను శిక్షణకు అధ్యాపకులుగా నియమించారు.మల్లాపూర్, పోరండ్ల గ్రామాలలో 80 ఆవులకు, 65 గేదెలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.పది రోజులు జరిగే ఈ శిక్షణలో సంబంధిత సమస్యల అవగాహనపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామ సర్పంచ్ మామిడి సతీష్, శిక్షణ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎన్ లింగారెడ్డి, బోధనా నిపుణులు డా.జి విజయ్ కుమార్ శర్మ, డా.ఎస్.పి.రెడ్డి, డా.రాజిరెడ్డి, శిక్షణ కేంద్రం అధ్యాపకులు డా.ఎం కోటేశ్వరరావు, డా. సాయి చైతన్య, డా.దివ్య, మండల పశువైద్యాధికారి డా. సురేందర్ రెడ్డి సిబ్బంది జవహర్ రావు, రజిత, కమలాకర్, పద్మ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి...



బచ్చన్నపేట/నవంబర్8/అక్షరం న్యూస్:

అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై కంకాల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.... బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ శివారులో గుర్తు తెలియని వ్యక్తి కెనాల్ కాలువలో పడి మృతి చెంది ఉన్నాడని పంచాయతీ కార్యదర్శి రూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు... ఘటన స్థలానికి చేరుకొని పోలీసులు విచారణ చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన మైలారం ప్రకాష్ (40) గా గుర్తించారు. ఎలా చనిపోయాడనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అనంతరం పంచనామా చేసి జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలనే విషయంపై తెలంగాణ అంబెడ్కర్ సంఘం కసరత్తు - ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్ నాథ్

**కరీంనగర్ జిల్లా బ్యూరో,08 నవంబర్ (అక్షరం న్యూస్)**

తెలంగాణ అంబేద్కర్ సంఘం ఏ పార్టీకి మద్దతు విషయం లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ ఏ పార్టీకి మద్దతు అనే విషయం రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తుందని కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఉమ్మడి జిల్లా కమిటీ మరియు నాలుగు జిల్లాల ఉమ్మడి జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల కమిటీలు తొందరపడి ఏ పార్టీకి మద్దతు ఇవ్వవద్దని రాష్ట్ర కమిటీ ఆదేశాలు జారీ చేసింది అందులో భాగంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో జగిత్యాల సిరిసిల్ల పెద్దపల్లి కరీంనగర్ జిల్లాల కార్యవర్గాలను పిలిచి అందరి అభిప్రాయం తీసుకొని కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఏ పార్టీకి మద్దతు తెలియజేయాలని విషయాన్ని రాష్ట్ర కమిటీకి, రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి అన్నారు మీ అభిప్రాయం తెలియజేయాలని రాష్ట్రంలో ఉన్నటువంటి రాష్ట్ర కార్యవర్గం కూడా ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలనే విషయంపై కసరత్తు చేస్తుందని రాష్ట్ర కమిటీ నిర్ణయించేంతవరకు ఎవరు కూడా ఏ పార్టీకి మద్దతు తెలియజేయారాదని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ వారంలో రాష్ట్ర కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేసి ఏ పార్టీకి మద్దతు ఇవ్వల్లో తిరిగి ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఆదేశాలను కరీంనగర్ ఉమ్మడి జిల్లా మరియు నాలుగు జిల్లాలు అధ్యక్షులు కార్యవర్గం,పాటిస్తూ తెలంగాణ అంబేద్కర్ సంఘం ఏ పార్టీకి మద్దతు ఇచ్చే విషయం ప్రకటిస్తుందని కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్నాథ్ నాలుగు జిల్లా కమిటీల కు సూచించడం జరిగింది.

## ఎల్లారెడ్డి మీడియా పాయింట్‌లో కనీస సౌకర్యాలు కరువు

**ఇబ్బంది పడుతున్న పాత్రికేయులు**




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 8/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి రిటర్నింగ్ అధికా రి కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన మీడియా పాయింట్ లో వార్తల సేకరణకు వచ్చే పాత్రికేయులకు సంబంధిత అధికా రులు కనీస సౌకర్యాలు కల్పించడంలేదు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిని ధులు కూర్చోవడానికి సరిపడా కుర్చీలు, తాగునీటి వంటి కనీస వసతులు ఏర్పాటు చేయలేదు. కేవలం నాలుగు వాటర్ బాటి ల్లు, ఒక నాలుగు టేబుల్స్ ఏర్పాటు చేశా రు. దీంతో వార్తల కవరేజ్ కోసం వచ్చిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిని ధులు సరిపడా కుర్చీలు లేకపోవడంతో ని ల్చోనే వార్తలు సేకరించాల్సివస్తుంది ఇక నైనా అధికారులు స్పందించి కనీస వసతు లు ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు కోరు తున్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీ వైద్యుడు

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 8/ అక్షరం న్యూస్ : పట్టణంలో అనుమతులు లేకుండా సరైన అనుభవం లేకుండా మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్న ఆర్ఎంపీ వైద్యులు వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అంతేకాకుండా వైద్యంతో ఒక మహిళను ప్రాణాపాయ స్థితికి తీసుకువచ్చాడు అనంతరం ఆ మహిళ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది దీంతో కేసు వాపస్ తీసుకోవాలని మహిళపై దౌర్జన్యానికి పాల్పడుతూ బెదిరిస్తున్నాడు. గత ఆగస్టు నెలలో ఒళ్ళు నొప్పులు ఉన్నాయని టాబ్లెట్ కోసం మెడికల్ షాపుకు వెళ్తే ఆ మెడికల్ షాప్ కు సంబంధించిన డాక్టర్ టాబ్లెట్ ఎందుకు నేను ఇంజక్షన్ ఇస్తానని ప్రమాదకరమైన ఇంజక్షన్ వేసి మహిళా ప్రాణాలు మీదకు తీసుకువచ్చాడు ఇంజక్షన్ వేసిన వెంటనే స్థానిక ప్రైవేట్ వైద్యశాలకు వెళ్లి చికిత్స పొంది ప్రాణాలతో బయటపడింది కానీ ఇంకా ఆ ముప్పు నుంచి తేరుకోలేదు.. భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ రోడ్డులో మాలతి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పేరుతో నాగేశ్వరావు అనే వ్యక్తి హాస్పిటల్ నడిపిస్తున్నాడు దీనికి అనుబంధంగా ఆయనకు సొంతంగా మెడికల్ షాప్ కూడా ఉన్నది అతని హాస్పిటల్ ఎదురుగా కిరాణా షాప్ నిర్వహిస్తున్న కుమారి అనే మహిళ ఒళ్ళు నొప్పులు ఉన్నాయని టాబ్లెట్ కోసం వెళ్లగా సదరు నాగేశ్వరావు అనే డాక్టర్ అత్యుత్సాహంతో ప్రమాదకరమైన ఒళ్ళు నొప్పులు ఇంజక్షన్ వేశాడు దీంతో వెంటనే మహిళ అపస్మారక స్థితిలో చేరుకుంది కంగారు పడిన కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రైవేట్ హాస్పటల్కి తరలించి చికిత్స చేయించారు వెంటనే రక్త పరీక్షలు నిర్వహించగా సదర్ డాక్టరు ట్రేమాడాల్ అనే ఒక ఇంజక్షన్ వేయడం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి దీంతో వెంటనే కుటుంబ సభ్యులు వచ్చి ఈ ఆర్ఎంపి వైద్యుని నిలదీయగా పొరపాటయింది ఇంజక్షన్ వేయడం తప్పు వైద్యక ఖర్చులు మొత్తం నేనే భరిస్తానని కుటుంబ సభ్యులకి హామీ ఇచ్చాడు ఇప్పుడు మళ్లీ హాస్పిటల్ చికిత్స నిమిత్తం సదరు డాక్టర్ వద్దకు వెళ్లగా నాకు సంబంధం లేదు నేను ఎటువంటి చికిత్స చేయించాను అసలు నేను ఏ ఇంజక్షన్ వేయలేదు అని బాధిత మహిళ కూతురు పై భౌతిక దాడి చేశాడు ఈ విషయాన్ని చిత్రీకరించడానికి వెళ్లిన విలేకరులపై సైతం దుర్భాషలాడుతూ దాడికి తెగబడుతున్నాడు.

స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితు మహిళా ఫిర్యాదు చేయడం జరిగింది అంతేకాకుండా వైద్య శాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేసింది దీంతో వైద్య శాఖ అధికారులు సదరు హాస్పిటల్ కి మరియు మెడికల్ షాప్ కి సీల్ వేయడం జరిగింది మరుసటి రోజు నుంచి కేసు వాపస్ తీసుకోవాలని ఈ ఆర్ఎంపి వైద్యుడు మహిళపై అనేకమార్లు దౌర్జన్యానికి పాల్పడ్డాడు మహిళ ఫిర్యాదు వాపసు తీసుకోకపోవడంతో ఆర్ఎంపి వైద్యుడు నాగేశ్వరావు వేధింపులు తారస్థాయికి చేరుకున్నాయి దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో బాధిత మహిళకుమారి మీడియా ముం దుకు వచ్చి కన్నీటి పర్యంతమవుతూ తన కుటుంబానికి మగదిక్కు కూడా లేదని తన ప్రాణానికి పోయి ఉంటే తన పిల్లలు వయసు మీదపడ్డ తల్లిదండ్రులు అనాథలు అయ్యే వారని భోరున విలపిస్తూ తన గోడును వెళ్ళబోసుకుంది తనకు తన కుటుంబానికి రక్షణ కల్పించాలని అనుమతి లేకుండా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ఆర్ఎంపి వైద్యుడు నాగేశ్వరావు పై కఠిన చర్యలు చేపట్టాలని మీడియా ముఖంగా అధికారులను వేడుకుంటుంది.వైద్యశాఖ అధికారులను సంప్రదించగా తన పరిమితికి మించి ఈ ఆర్ఎంపి వైద్యుడు చికిత్స నిర్వహించడం నిజమే అని తమ విచారణలో తేలిందని అందు కారణంగానే హాస్పిటల్కి సీలు వేసి విచారణ చేస్తున్నామని వైద్యాధికారి తెలిపారు

## భద్రాద్రిలో నామినేషన్ల జోరు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /నవంబర్ 8/ అక్షరం న్యూస్: భద్రాచలం శాసనసభ నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు రూపొందుకున్నాయి. బుధవారం ఒక్కరోజే రెండు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నేడు కుంజా ధర్మా నామినేషన్ భద్రాచలం మాజీ శాసన సభ్యురాలు దివంగత నాయకురాలు కుంజా సత్యవతి భర్త కుంజా ధర్మాను భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బుధవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. గతంలో భద్రాచలం శాసన సభ్యురాలిగా సేవలందించిన సత్యవతి ఇటీవల మరణించడంతో అన్విహంగా బిజెపి ఆమె భర్త కుంజా ధర్మాను అభ్యర్థిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన ముఖ్య నాయకుల సమక్షంలో భద్రాచల పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బిజెపి పార్టీ అభ్యర్థిగా కుంజా ధర్మా నామినేషన్ దాఖలు చేశారు. సిపిఐఎం అభ్యర్థిగా కారం పుల్లయ్య రానున్న అసెంబ్లీ ఎన్నికల కథన రంగంలో సత్తా చాటేందుకు సిపిఎం పార్టీ సిద్ధమైంది. ఆ పార్టీ భద్రాచలం శాసనసభ స్థానానికి అభ్యర్థిగా కారం పుల్లయ్య నామినేషన్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంతో కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపేందుకు సిపిఎం పార్టీ సంబంధించి పలువురు రాష్ట్ర నాయకులు నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇప్పటికే ఈ నియోజకవర్గంలో 8 సార్లు సిపిఐఎం పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన కుంజ బుజ్జి, సున్నం రాజయ్య, ముర ఎర్రయ్య రెడ్డితో పాటు పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు హయాంలో భద్రాచలం నియోజకవర్గంలో జరిగిన సమగ్ర అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకు వెళ్లేందుకు గ్రామ గ్రామాన ఆ పార్టీ కార్యకర్తలను సిద్ధం చేస్తుంది.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి స్థాయిలో భద్రత ఏర్పాట్లు

**ఎన్నికల నియమావళి ఉల్లంఘించే పొలిటికల్ ట్రబుల్ మాంగర్స్ మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్స్ కి కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరికలు జారీ**

### హుజురాబాద్ లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్



కరీంనగర్ జిల్లా బ్యూరో,08 నవంబర్ (అక్షరం న్యూస్)

బుధవారంనాడు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని హుజురాబాద్ నందు ఏసీపీ జీవన్ రెడ్డి జెండా ఊపి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 123 మంది పోలీసులతో హుజురాబాద్ లో 4.5 కి.మి. మేర ఈ కవాతు నిర్వహించామన్నారు. ఈ కవాతులో కేంద్ర సాయుధ బలగాలతో పాటు జిల్లా పోలీసులు, స్థానిక పోలీస్ అధికారులు, డాగ్ స్క్వాడ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్స్. పాల్గొన్నాయన్నారు. భద్రత ఏర్పాట్లలో భాగంగా కేంద్ర సాయుధ బలగాలు జిల్లాకు కేటాయించారన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు కేంద్ర సాయుధ బలగాలు జిల్లా అధికారులతో కలిసి పని చేస్తాయన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భద్రతా దృష్ట్యా ఎనిమిది కేంద్ర సాయుధ బలగాలు జిల్లా కు కేటాయించారని వాటిలో ఇప్పటికే మూడు కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకున్నా యన్నారు వీరిని ప్రస్తుతానికి హుజరాబాద్,చొప్పదండి, కరీంనగర్ లకు కేటాయించామన్నారు. ప్రజల్లో ఎన్నికల నియమావళి, ఉల్లంఘనలపై అవగాహన,100 డయల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి-విజిల్ ఆప్ ల పై అవగాహన కల్పించామన్నారు. ఫ్లాగ్ మార్చ్ యొక్క ముఖ్య ఉద్దేశం ,ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతాభావాన్ని కల్పించడమే కాకుండా చట్టాన్ని, ఎన్నికల నియమాలని ఉల్లంఘించే రాజకీయ ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్స్ ని పిలిపించి ప్రజల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించామన్నారు. ఫ్లాగ్ మార్చ్ అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహించి, నంబర్ ప్లేట్ మరియు సరైన ధ్రువ పత్రాలు లేని 21 వాహనాలను సీజ్ చేశామన్నారు. హుజురాబాద్ ఏసీపీ జీవన్ రెడ్డి, బి.ఎస్.ఎఫ్. ఏసీపీ అనుజ్ కుమార్ ఇన్స్పెక్టర్ లు జమ్మికుంట టౌన్ రమేష్, జమ్మికుంట రూరల్ కె కిశోర్, హుజురాబాద్ టౌన్ రమేష్, హుజురాబాద్ రూరల్ సంతోష్ కుమార్ ఎస్సైలు ఎండి అసిఫ్ వీణవంక, రాజ్ కుమార్ ఇల్లందకుంట మరియు డివిజన్ లోని ఎస్సై లు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో సీపీఐ ,బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరికలు




**సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు తమ్మల్ల వెంకటేశ్వరరావు మరియు కుంజా శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ నాయకులు,ఎక్స్ ఎంపీటీసీ గుండు ప్రదీప్,మరికొందరు సీపీఐ నాయకులు, శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక....**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 8/ అక్షరం న్యూస్ :

నియోజకవర్గ సిపిఐ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా నాయకులు కార్యకర్తలు చేరడం జరిగింది. సిపిఐ పార్టీ తరపున ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి గుర్తింపు గల నాయకుడు అయినటువంటి తమ్మల్ల వెంకటేశ్వరరావు, సిపిఐ పార్టీ గిరిజన సమైక్య నాయకులుగా పోడు భూముల పోరాటంలో రైతుల పక్షాన నిలబడి పోరాటం చేసినవారు,సీపీఐ సీనియర్ నాయకులుగా ఉన్నటువంటి కుంజ శ్రీను, బి ఆర్ ఎస్ నాయకులు,ఎక్స్ ఎంపీటీసీ గుండు ప్రదీప్, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు జక్కం కొండ, సిపిఐ పార్టీ సెక్రటరీ కంభం మధు గోపి, సిపిఐ టౌన్ కౌన్సిల్ మెంబర్ కోటేశ్వరరావు,వీరితో పాటుగా దుమ్ముగూడెం మండలం మరియు భద్రాచలంలోని రాజుపేట కాలనీకి చెందిన యువకులు అత్యధిక సంఖ్యలో శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ....సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మరియు సిపిఐ పార్టీ పొత్తులలో మేము కలిసి ఎన్నికలకు వెళ్తున్నప్పటికీ. గెలిచిన రోజు నుంచి అనేక రకాలుగా అధికార బి ఆర్ ఎస్ పార్టీ ప్రలోభాలు పెడుతూ,వాటికి లొంగకుండా ఉన్నటువంటి పొదెం వీరయ్య ని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్న సరే...తనను నమ్మి ఓట్లు వేసిన భద్రాచల ప్రజల ప్రజల కోసం, ప్రజల సమస్యల కోసం ఐదేళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్న నాయకుడు పొదెం వీరన్న ప్రజా సమస్యల కోసం పోరాడే నాయకున్ని పొత్తుల్లో భాగంగా మిత్రులుగా ఉండి గెలిపించుకోవడం కంటే, కాంగ్రెస్ పార్టీలో చేరి తన మనుషులుగా,నమ్మకంగా ఆయనను బలపరిచి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పొదెం వీరన్న గెలిపే ధ్యేయంగా కష్టపడేందుకు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగిందని. ఊసరవెల్లిలా రంగులు మార్చే బి ఆర్ ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు కంటే, నమ్మిన పార్టీ, కార్యకర్తల కోసం ఏదైనా చేయడానికి దమ్ముగా నిలబడే నాయకుడైన పొదెం విరయ్య వెయ్యి రెట్లు గొప్పవాడని. 1000 కోట్లు 100 కోట్లు అని భద్రాచల ప్రజలను నట్టేట ముంచిన బి ఆర్ ఎస్ పార్టీ మరియు ఆ నాయకులు బలపరిచిన అభ్యర్థిని తరిమి కొట్టి. భద్రాచల ప్రాంత అన్ని అభివృద్ధి చేసుకోవాలి అంటే, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి పొదెం వీరయ్య ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగానే ఇన్ని రోజులుగా మాకు సహకరించినటువంటి సీపీఐ పార్టీకి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని వారు మాట్లాడారు.పార్టీలోకి ఆహ్వానం తెలిపిన వారిలో.. టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ బ్యాక్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, ఎన్.ఎస్.యు.ఐ డివిజన్ అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, రాస మల్ల రాము, రాగం సుధాకర్,శీలం రామ్మోహన్ రెడ్డి, కాపుల శీను, సోషల్ మీడియా నాయకులు సిద్ధి గణేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు రూపా దేవి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఎర్రజెండాను ఎగిరేస్తాం



- **అవకాశవాద కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పండి**
- **పుల్లయ్య నామినేషన్ ర్యాలీకి భారీగా తరలివచ్చిన ప్రజలు**
- **కార్యకర్తలలో ఉత్తేజం నింపిన నాయకుల ఉపన్యాసాలు**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 8/ అక్షరం న్యూస్ : ఎవరినో గెలిపించడానికి మరెవరినో ఓడించడానికి ఎన్నికల్లో సిపిఐఎం పోటీ చేయడం లేదని కేవలం తెలంగాణ అసెంబ్లీలో ఎర్రజెండాను పంపడం కోసమే భద్రాద్రి గడ్డపై తిరిగి ఎర్రజెండాను రెపరెపలాడించడం కోసమే ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీకి సిద్ధమయ్యామని తమ్మినేని చేసిన ఉపన్యాసంతో కార్యకర్తలలో నూతన ఉత్తేజం ఉత్సాహం ఉప్పొంగి ఎన్నికల సమరంలో ఎర్రజెండ సత్త చాటాలని సిపిఐ ఎం కార్యకర్తలు నయా జోషితో భద్రాచలం పట్టణంలో భారీగా నామినేషన్ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల పొత్తులో భాగంగా భద్రాచలం సీటు త్యాగం చేయాల్సి వస్తుందేమోనని నిరుత్సాహంలో ఉన్న కార్యకర్తలకు భద్రాద్రి గడ్డపై ఎర్రజెండా పోటీ చేసి తీరుతుందని పొత్తులు ఎత్తులు ఉన్నా లేకున్నా భద్రాచలం ఏజెన్సీలో ఎర్రజెండా ఎప్పటికీ రెపరెపలాడుతుందని చాటి చెప్పే విధంగా ఆ పార్టీ నాయకత్వం ఎన్నికల సమర శంఖారావం మోగించారు. సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య నామినేషన్ ర్యాలీకి పట్టణంతో పాటు దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం వాజేడు నుండి భారీ సంఖ్యలో ఆ పార్టీ కార్యకర్తలు తరలి వచ్చారు. మార్కెట్ గ్రౌండ్ లో నిర్వహించిన బహిరంగ సభ అనంతపురం పట్టణ పురవీధుల్లో మహా ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అగ్రభాగాన పొలిటి బ్యూరో సభ్యులు బివి రాఘవులు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య డాక్టర్ మీడియా బాబురావు అన్నవరపు కనకయ్య బండారు రవికుమార్ మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ ఒంటి అగ్రనాయకత్వం ప్రదర్శనలు ముందు భాగంలో ఉండి నడిపించారు. సిపిఐ పార్టీకి పట్టుకొమ్మలా ఉండే డోలు కొయ్య నృత్యాలు, గిరిజన కళావృత్యాలు, తీన్మార్ డాన్స్ లతో, కార్యకర్తలు ఉత్సాహంగా పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. చిన్న పెద్ద ఆడ మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరు అరుణ పతాకాన్ని చేతపట్టి సిపిఐఎం అభ్యర్థులను గెలిపించండి అంటూ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎన్నికల పొత్తుల చర్చలో భాగంగా అభ్యర్థిని ప్రకటించడంలో కొంత హాస్యం అయినప్పటికీ అతి తక్కువ సమయంలోనే ఆ పార్టీ శక్తి వంచన లేకుండా కృషిచేసి భారీ సంఖ్యలో నామినేషన్ ర్యాలీకి కార్యకర్తను తరలించింది. ఆ పార్టీ నాయకులు ఊహించిన దాని కంటే ఎక్కువ సంఖ్యలో ప్రజలు పార్టీ అభిమానులు తరలిరావడంతో సభ ప్రాగణం కూడా నిండిపోయింది. వివిధ మండలాల నుండి అధిక సంఖ్యల తరలివచ్చిన కార్యకర్తలను చూసి ఆ పార్టీ నాయకులలో కూడా గెలుపు పై ధీమా పెట్టింపైంది. ఏదేమైనప్పటికీ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి భద్రాచలం గడ్డపై సిపిఐఎం తన సత్తా చాటే ఎందుకు అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి

### కారం పుల్లయ్య నామినేషన్ బహిరంగ సభలో బీబీ రాఘవులు తమ్మినేని

తెలంగాణ గడ్డపై మతోన్మాద బిజెపిని అడుగుపెట్ట నీయకుండా ఉండేందుకే కాంగ్రెస్ టిఆర్ఎస్ తో పొత్తు కోసం చర్చలు జరిపే తప్ప పదవుల కోసమో పలుకుబడుల కోసమో పొత్తుల కోసం వెంపర్ల రాలేదని సిపిఐఎం పొలిటి బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. బుధవారం నాడు కొత్త మార్కెట్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య నామినేషన్ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా బీబీ రాఘవులు రాష్ట్ర మతోన్మాదుల చేతులకు వెళ్లకనుండేందుకు అవకాశం ఉన్నంత మేరకు కలిసి పోటీ చేయాలని బి.ఆర్ కాంగ్రెస్ పార్టీలతో చర్చ జరిపినప్పటికీ కమ్యూనిస్టులు పార్టీల పట్ల వారు విధానాలు నచ్చక రాష్ట్రంలో 19 స్థానాలలో ఒంటరిగానే పోటీలో దిగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. భద్రాచలం గడ్డపై ఎంతోమంది పార్టీ నాయకత్వం తమ ప్రాణాలను ధారపోసి భద్రాచలం ఏజెన్సీని కాపాడారని గుర్తు చేశారు. అమరవీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న కారం పుల్లయ్య భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి కి పాటుపడతారని హామీ ఇచ్చారు.

### అవినీతి అరాచక పాలనకు చరమగీతం పాడాలి...... తమ్మినేని

భద్రాచలంలో సిట్టింగ్ స్థానంలో ఉన్న ఎమ్మెల్యే పోదాం వీరయ్య పై దళిత బంధు పథకంలో వస్తున్న అవినీతి ఆరోపణలు అదేవిధంగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ వస్తున్న బిఆర్ఎస్ పార్టీ అరాచక పాలనను భద్రాచలం ప్రజలు గుర్తించాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు. ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వండి అని అడుగుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు గత పది సంవత్సరాల నుండి భద్రాచలానికి పార్లమెంటు సభ్యులుగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు అభివృద్ధి ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. ఎంపీ మంత్రి సర్పంచులు ముఖ్యమంత్రులు ఉన్నా చేయని అభివృద్ధి ఒక ఎమ్మెల్యే తోనే చేస్తారా అని ప్రశ్నించారు. గతంలో సిపిఐఎం అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఉన్న రోజులలో అధికారంలో ఏ పార్టీ ఉన్న పోరాడి నిధులు సాధించే వారిని గుర్తు చేశారు. భద్రాచలానికి రక్షణ అభివృద్ధి మంత్రం ఒక ఎర్రజెండేనని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినే సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ ఏజే రమేష్ శివుడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలకాని బ్రహ్మచారి సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ గడ్డం స్వామి మర్లపాటి రేణుక కొప్పుల రఘుపతి ఎలమంచిలి వంశీకృష్ణ మర్లపాటి రేణుక సున్నం గంగా కే సత్యతదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం హెూరు...

### జోరుగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 8/ అక్షరం న్యూస్ : ఈరోజు భద్రాచల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐటీడీఏ రోడ్, శాంతి నగర్,వెంకటేశ్వర కాలనీ ఏఎస్ఆర్ కాలనీ,ఎంపీ కాలనీ, మెడికల్ కాలనీ, క్రాంతి ఐటిఐ, ఆదర్శనగర్ కాలనీ, లంబాడి కాలనీ లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకత్వం, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొనడం జరిగింది. ప్రచారంలో తమ ఇంటికి వస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు స్వచ్ఛందంగా ఆహ్వానాం తెలపడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యను ఎమ్మెల్యే గా గెలిస్తేనే భద్రాచల ప్రాంతాన్ని అభివృద్ధి చేయగలుగుతారని.

ఎన్నో మాయమాటలతో భద్రాచల ప్రజలమైన మమ్మల్ని మోసం చేసి ఈరోజు ఈ ప్రాంతని అభివృద్ధికి నోచుకోకుండా చేసిన పార్టీలను మేము నమ్మమని ప్రజలు తేల్చి చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... భద్రాచల అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆలయ అభివృద్ధితో పాటు, భద్రాచల ప్రాంత ప్రజల సమస్యలను తీర్చేందుకు భద్రాచల ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తుందని. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నవంబర్ 30వ తారీఖు జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పొదెం వీరయ్య ని హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగ సతీష్,వెంకట నరసయ్య,చెంచు సుబ్బారావు,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్,దారా తరుణమిత్ర, కుందవరపు శ్యామ్,వరుణ్, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి,తుమ్మల రాణి,బొంత రమణ,కట్టా కళ్యాణి,పుట్ట జానకిరాణి, మద్దేటి జయ, జగ్గా కుమారి,ఎస్కే హసీనా, ఎస్కే హసీనా,గౌరీ, సోంపాక నీరజ, రూపా దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు...



మెదక్, బ్యూరో , హత్నూర , నవంబర్08( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి ఫామ్ రావడంతో మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన హత్నూర మండల నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ వావిలాల నర్సింలు ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు బీఆర్ఎస్ మైనారిటీ మాజీ మండల అధ్యక్షులు హబీబ్ బాబ బీఆర్ఎస్ ఉద్యమ సీనియర్ నాయకులు ఆబేద్ అలీ సాజిద్ అలీ ఎండి గౌస్ జావీద్ మండల యువత అధ్యక్షులు కిషోర్ మాజీ సర్పంచ్ శ్రీకాంత్ ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ వెంకటేశం గౌడ్ అక్తర్ అలీ సాబేర అలీ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609